# 21.49 లక్షల నకిలీ వరి విత్తనాల పట్టివేత




6





ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

బుధవారం 20 మే 2026 పేజీలు : 8


## కౌన్ బనేగా మంచిర్యాల జిల్లా

# బీఆర్ఎస్ పార్టీ చీఫ్?



కంచుకోట కోల్పోయిన బీఆర్ఎస్‌కు బలమైన నాయకత్వమే ఆక్సిజనా..?

కాంగ్రెస్ దూకుడు.. బీజేపీ ఎదుగుదల.. గులాబీ పార్టీకి కీలక పరీక్ష..!

2

## సంస్థ మనుగడే లక్ష్యం..

# నాణ్యతతోనే సింగరేణికి భవిష్యత్




శ్రీరాంపూర్ ఏరియాలో రెండో రోజు మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలు

ఎస్ఆర్పీ-3, ఎస్ఆర్పీ-1 భూగర్భ గనుల్లో అవగాహన కార్యక్రమాలు

ఉద్యోగులు సమిష్టిగా కృషి చేయాలని జీఎం మునిగంటి శ్రీనివాస్ పిలుపు

5

## రెడ్ అలర్ట్‌తో ఉక్కిరిబిక్కిరి అవుతున్న కోల్‌బెల్ట్

11 గంటల నుంచి 4 గంటల వరకు బయటకు రావొద్దని హెచ్చరిక

మండు టెండలతో బేజారు అవుతున్న సింగరేణి కార్మికులు

మంచిర్యాల జిల్లా కేంద్రంలో రోడ్లపై తగ్గిన జనసంచారం ,వాహనాలు



4

# కౌన్ బనేగా మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ చీఫ్..?

## కంచుకోట కోల్పోయిన బీఆర్ఎస్‌కు బలమైన నాయకత్వమే ఆక్సిజనా..?

## కాంగ్రెస్ దూకుడు.. బీజేపీ ఎదుగుదల.. గులాబీ పార్టీకి కీలక పరీక్ష..!

**మంచిర్యాల,19,మే (ప్రజాజ్యోతి):**తెలంగాణ రాష్ట్రంలో పార్టీ పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కే .చంద్ర శేఖర్ రావు రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ పునర్వ్యవస్థీకరణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. జిల్లాల వారీగా పార్టీ అధ్యక్షులతో పాటు పూర్తి స్థాయి జిల్లా కమిటీలను ఏర్పాటు చేసి గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ యంత్రాంగాన్ని మళ్లీ బలోపేతం చేయాలనే వ్యూహంతో అధిష్ఠానం ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది. “కోయిల ముందే కూసింది” అన్న సామెత మాదిరిగా 2028 అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా సమయం ఉండగానే జిల్లాల్లో పార్టీ కమిటీల ఏర్పాటు ద్వారా బీఆర్ఎస్ రాజకీయ శంఖారావాన్ని పూరించిందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. అధికారాన్ని కోల్పోయిన తర్వాత కేడర్‌లో నెలకొన్న నిరుత్సాహాన్ని తొలగించి మళ్లీ ఉద్యమ స్థాయి ఉత్సాహాన్ని తీసుకురావడమే ఈ వ్యూహం వెనుక ప్రధాన లక్ష్యమని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్ష పదవిపై తీవ్ర చర్చ మొదలైంది. ఒకప్పుడు బీఆర్ఎస్‌కు అజేయ కంచుకోటగా పేరున్న మంచిర్యాల జిల్లాలో ప్రస్తుతం పార్టీ పునర్నిర్మాణం అత్యవసరంగా మారిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లా పరిధిలోని మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి మూడు నియోజకవర్గాల్లో 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు వరకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే కొనసాగారు. అయితే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మూడు స్థానాల్లోనూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించడంతో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి.

మంచిర్యాల నుంచి కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు, బెల్లంపల్లి నుంచి గడ్డం వినోద్, చెన్నూర్ నుంచి గడ్డం వివేక్ వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీ తరఫున విజయం సాధించారు. ఇదే పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ నుంచి గడ్డం వంశీకృష్ణ ఎంపీగా గెలుపొందడంతో జిల్లాలో కాంగ్రెస్ మరింత బలపడినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అంతేకాకుండా అనంతరం జరిగిన సర్పంచ్ ఎన్నికలు, మున్సిపల్ ఉప ఎన్నికలు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ రాజకీయ పరిణామాల్లో కూడా బీఆర్ఎస్ పార్టీకి వరుస ఎదురుదెబ్బలు తగిలాయి. ఒకప్పుడు గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు గులాబీ జెండా ఎగురవేసిన జిల్లాలో ప్రస్తుతం పార్టీ కేడర్‌ను మళ్లీ సమీకరించడం అధిష్ఠానానికి పెద్ద సవాలుగా మారింది.

**కాంగ్రెస్ బలం.. బీజేపీ ఎదుగుదల.......!**

మరోవైపు జిల్లాలో భారతీయ జనతా పార్టీ కూడా క్రమంగా బలపడుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు 40 వేలకుపైగా ఓట్లు సాధించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. కొన్ని స్థానాల్లో బీజేపీ రెండో స్థానంలో నిలవగా బీఆర్ఎస్ మూడో స్థానానికి పడిపోవడం గులాబీ శ్రేణుల్లో ఆందోళన కలిగించిన అంశంగా మారింది. ఇక మున్సిపల్, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా బీజేపీ ఎన్నడూ లేని విధంగా కౌన్సిలర్లు, కార్పొరేటర్లు గెలుపొందడం జిల్లాలో కమలం పార్టీ బలపడుతున్న సంకేతాలుగా రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఒకవైపు అధికారంలో ఉన్న బలమైన కాంగ్రెస్ పార్టీని, మరోవైపు వేగంగా ఎదుగుతున్న బీజేపీని రాజకీయంగా తట్టుకుని పార్టీని మళ్లీ గాడిలో పెట్టగల నాయకుడు బీఆర్ఎస్‌కు అవసరమన్న అభిప్రాయం పార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది.

**కౌన్ బనేగా మంచిర్యాల జిల్లా పార్టీ చీఫ్..? బాల్క సుమన్‌కే కొనసాగింపా..?..**

ప్రస్తుతం మాజీ చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. తెలంగాణ ఉద్యమం నుంచి పార్టీతో కలిసి పనిచేసిన నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. యువ నాయకత్వం, ఉద్యమ నేపథ్యం, కేడర్‌పై పట్టు కారణంగా మరోసారి బాధ్యతలు అప్పగించే అవకాశాన్ని కొట్టిపారేయలేమని పార్టీ వర్గాలు అంటున్నాయి. అయితే వరుస ఎన్నికల పరాజయాల తర్వాత జిల్లాలో పార్టీ బలహీనపడిందనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. స్థానిక స్థాయిలో వర్గపోరాటాలు, కేడర్‌లో నిరుత్సాహం, సమన్వయ లోపం వంటి అంశాలు అధిష్ఠానం దృష్టికి వెళ్లినట్లు సమాచారం.

**దివాకర్ రావు పేరు బలంగా వినిపిస్తోందా..?**

మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు పేరు కూడా జిల్లా అధ్యక్ష పదవికి ప్రధానంగా వినిపిస్తోంది. రాజకీయ అనుభవం, స్థానిక స్థాయిలో పట్టు, వివిధ వర్గాల నాయకులతో సమన్వయం వంటి అంశాలు ఆయనకు ప్లస్‌గా మారవచ్చని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. మంచిర్యాల పట్టణం, గ్రామీణ మండలాల్లో ఆయనకు ఇప్పటికీ వ్యక్తిగత అనుచర వర్గం ఉందని చెబుతున్నారు.

**అరవింద్ రెడ్డి కూడా రేసులోనే..?**

మాజీ ఎమ్మెల్యే జి. అరవింద్ రెడ్డి పేరు కూడా చర్చల్లో కొనసాగుతోంది. పాత కేడర్‌తో అనుబంధం, వ్యాపార వర్గాల్లో పరిచయాలు, పార్టీ నిర్వహణలో సమతౌల్యం పాటించగల సామర్థ్యం ఆయనకు కలిసొచ్చే అంశాలుగా పార్టీ శ్రేణులు చర్చించుకుంటున్నాయి.

**మహిళా కోణంలో అత్తిలి సరోజ..?**

ఈసారి మహిళలకు ప్రాధాన్యం కల్పించాలని అధిష్ఠానం నిర్ణయిస్తే మంచిర్యాలకు చెందిన సీనియర్ నాయకురాలు అత్తిలి సరోజ పేరు ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మహిళా కేడర్‌లో చురుకైన పాత్ర, ఉద్యమ కాలం నుంచి పార్టీలో కొనసాగడం, పార్టీ కార్యక్రమాల్లో యాక్టివ్‌గా ఉండడం ఆమెకు అనుకూలంగా మారవచ్చని అంటున్నారు. ఇక బెల్లంపల్లి నియోజకవర్గం నుంచి కూడా మాజీ ఎం ఎల్ ఎ దుర్గం చిన్నయ్యతో పటు కొందరు సీనియర్ నేతలు జిల్లా అధ్యక్ష పదవిపై ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. జిల్లా అధ్యక్ష పదవి ద్వారా భవిష్యత్ రాజకీయ సమీకరణాలను బలోపేతం చేసుకోవాలన్న లక్ష్యంతో పలువురు నేతలు హైదరాబాద్ స్థాయిలో లాబీయింగ్ చేస్తున్నారన్న చర్చ కూడా రాజకీయ వర్గాల్లో సాగుతోంది.

**పార్టీ పునర్నిర్మాణమే ప్రధాన అజెండా..!**

మూడు అసెంబ్లీ స్థానాలు కోల్పోవడం, స్థానిక సంస్థల ఎన్నికల్లో వరుస పరాజయాలు ఎదురుకావడం, కాంగ్రెస్ బలంగా ఉండటం, బీజేపీ వేగంగా ఎదుగుతుండటం వంటి పరిస్థితుల్లో మంచిర్యాల జిల్లాలో బీఆర్ఎస్‌కు ఇప్పుడు కేవలం జిల్లా అధ్యక్షుడు కాదు... పార్టీని మళ్లీ ప్రజల్లో నిలబెట్టగల, కేడర్‌కు ధైర్యం చెప్పగల, భవిష్యత్ ఎన్నికల్లో పార్టీకి పోరాటస్ఫూర్తి నింపగల బలమైన నాయకత్వం అవసరమనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది. మరి మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ పగ్గాలు ఎవరికి దక్కనున్నాయి..? పాత నాయకత్వానికే మరోసారి అవకాశం దక్కుతుందా..? లేక కొత్త సమీకరణాలకు తెరలేవుతుందా..? అన్నది త్వరలోనే తేలనుంది.

## సమస్యల పరిష్కారం కోసం ఐకేపీ వీఓఏల నిరవధిక సమ్మె

**దండేపల్లి, మే 19 (ప్రజాజ్యోతి):**తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దండేపల్లి మండల ఐకేపీ వీఓఏలు మంగళవారం నుండి నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ.. వీఓఏలకు నెలకు 20,000 కనీస వేతనం చెల్లించాలని, అర్హులైన వారికి వెంటనే పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా జీవో నంబర్ 58ని సవరించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వీఓఏలందరికీ వర్తింపజేయాలని కోరారు. ప్రభుత్వం వెంటనేసానుకూలంగా స్పందించి తమ సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.?ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు కొప్పుల లింగన్న, అధ్యక్షులు బద్రి సత్తన్న, కార్యదర్శి మంగ, ఉపాధ్యక్షులు ముత్యం శ్రీనివాస్, సలహాదారులు అనంతలక్ష్మి, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 24వ రోజు ఉచిత అంబలి పంపిణీ కార్యక్రమం



**మంచిర్యాల, 19, మే (ప్రజాజ్యోతి):** కీ.శే. కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్వహిస్తున్న ఉచిత అంబలి పంపిణీ కార్యక్రమం 24వ రోజుకు చేరు కుంది. ఈ కార్యక్రమాన్ని మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మంగళవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బస్టాండ్, మార్కెట్ ప్రాంతం, ఐబీ చౌరస్తా, హమాలీవాడ, సిసిసి కార్నర్, శ్రీరాంపూర్ కాలనీ ప్రాంతాల్లో ప్రజలకు ఉచితంగా అంబలి పంపిణీ చేశారు. అలాగే లక్సెట్టిపేట్ మున్సిపాలిటీ పరిధిలోని ఉత్కూర్ చౌరస్తా వద్ద కూడా అంబలి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రజలకు అంబలి అందజేశారు. వేసవి వేడిమి నుండి ఉపశమనం కలిగించే ఉద్దేశంతో చేపడుతున్న ఈ సేవా కార్యక్రమాన్ని ప్రజలు అభినందించారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఆధారాలను సిద్ధంగా ఉంచుకోవాలి

**ఉద్యమకారులకు హామీలు నెరవేర్చే దిశగా ప్రభుత్వం చర్యలు**



**మంచిర్యాల, మే 19 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2004 నుంచి 2014 వరకు అనేక దశల్లో పోరాడి కష్టపడి పనిచేసిన తెలంగాణ ఉద్యమకారులకు ఉద్యమాభివందనాలు తెలియ జేస్తున్నామని తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీలలో భాగంగా తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీ ద్వారా నాలుగు దశల్లో ఉద్యమకారులను గుర్తించే ప్రక్రియ చేప ట్టనున్నారని తెలిపారు. 2004 నుంచి 2014 వరకు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారు, ఉద్యమ కేసులు ఎదుర్కొన్న వారు, బైండోవర్ అయిన వారు తమ వద్ద ఉన్న పేపర్ క్లిప్పింగ్స్, ఎఫ్ఐఆర్ కాపీలు, ఇతర ఆధారాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. త్వరలో మండల, తాలూకా, జిల్లా స్థాయిల్లో సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆ సమావేశాలకు ప్రతి ఉద్యమకారుడు తమ ఆధారాలను తీసుకొని హాజరుకావాల ని కోరారు. అలాగే మండల, తాలూకా, జిల్లా స్థాయి ఉద్యమ కమిటీలలో ఉద్యమ కేసులు ఎదుర్కొన్న వారికే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. 2004 నుండి 2014 వరకు కేసులు ఎదుర్కొన్న ప్రతి ఉద్యమకారుని పరిగణనలోకి తీసుకోవాలని తెలిపారు. తెలంగాణ కోసం కష్టపడ్డ ఉద్యమకారులందరూ అప్రమత్తంగా ఉండి, తమ ఆధారాలను భద్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. "తెలంగాణ ఉద్యమకారులారా ఏకం కండి" అని ఆయన పిలుపునిచ్చారు. జై తెలంగాణ -- జోహార్ తెలంగాణ అమరవీరులకు అని గజెల్లి వెంకటయ్య అన్నారు .

# అక్రమంగా పశువులను తరలిస్తే కఠిన చర్యలు

### బక్రీద్ నేపథ్యంలో అంతర్రాష్ట్ర చెక్‌పోస్టుల వద్ద 24 గంటల నిఘా

### చెక్‌పోస్ట్‌ను పరిశీలించిన మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్



మంచిర్యాల, మే 19 (ప్రజాజ్యోతి): రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతలను పటిష్టంగా అమలు చేయడంలో భాగంగా అక్రమంగా పశువులను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ హెచ్చరించారు. బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాపన్‌పల్లి వద్ద ఏర్పాటు చేసిన అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్‌ను డీసీపీ ఎ. భాస్కర్ పోలీస్ అధికారులతో కలిసి మంగళవారం సందర్శించారు. చెక్‌పోస్ట్ వద్ద అమలులో ఉన్న భద్రతా చర్యలను పరిశీలించి విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇతర శాఖల అధికారులతో సమన్వయంతో అక్రమ జంతు రవాణాను అరికట్టేందుకు పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు చేపడుతోందన్నారు. మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పశువుల సంతలు, బక్రీద్ పండుగ దృష్ట్యా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల పనితీరుపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.జిల్లాలో ఎక్కడైనా చట్టవిరుద్ధంగా ఆవులు, దూడలను అక్రమంగా రవాణా చేయడం, వధించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి జంతువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు చెక్‌పోస్టుల వద్ద 24 గంటల నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి చెక్‌పోస్టులో పోలీస్ సిబ్బందితో పాటు ఇతర శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహిస్తూ వాహనాల తనిఖీలు కట్టుదిట్టంగా చేపడుతున్నట్లు వెల్లడించారు. జంతువుల రవాణా సమయంలో సంబంధిత చట్టాలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. చెల్లుబాటు అయ్యే పత్రాలు లేకుండా పశువులను తరలించే వారిపై ఎలాంటి రాజీ లేకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పశువుల అక్రమ రవాణా లేదా అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ప్రతి పండుగను ప్రజలు పరస్పరం మతాలను గౌరవించుకుంటూ శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని డీసీపీ ఆకాంక్షించారు. జిల్లాలో శాంతి భద్రతలను కాపాడేందుకు ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. మహారాష్ట్ర వైపు నుంచి అక్రమ ధాన్యం (వడ్లు) రవాణా జరగకుండా వ్యవసాయశాఖ, రెవెన్యూ శాఖలతో సమన్వయం చేసుకుని తనిఖీలు నిర్వహించాలని, ఒక రాష్ట్రం నుంచి వచ్చిన ధాన్యం విషయంలో సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. డీసీపీ వెంట జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, కోటపల్లి ఎస్సై రాజశేఖర్, భీమారం ఎస్సై రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి అభివృద్ధికి కార్మిక, యాజమాన్య సమన్వయం అవసరం

**సమస్యల పరిష్కారంలో సానుకూల దృక్పథంతో ముందుకు రావాలి**

**సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ,సిఐటియు జనరల్ సెక్రటరీ తుమ్మల రాజిరెడ్డి రాజారెడ్డి**




**మంచిర్యాల, మే 19 (ప్రజా జ్యోతి):** సింగరేణి సంస్థ అభివృద్ధి, కార్మికుల సంక్షేమం రెండూ సమానంగా కొనసాగాలంటే యాజ మాన్యం సానుకూల దృక్పథంతో కార్మిక సమస్యలను పరిష్కరించాల ని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) జనరల్ సెక్రటరీ తుమ్మల రాజారెడ్డి కోరారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని నస్పూర్‌లో మంగళవారం నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సంస్థలో కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. ప్రమాదాల్లో కాళ్లు, చేతులు కోల్పోయిన కార్మికులు, గుండె సంబంధిత వ్యాధులు, సయాటికా వంటి ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు మెడికల్ బోర్డులకు వెళ్లి వేతనాలు లేక మస్టర్లు కాక ఉద్యోగాల తొలగింపుకు దగ్గరవుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బొగ్గు ఉత్పత్తికి అవసరమైన ప్రాథమిక పనిముట్లు సరైన సమయంలో అందించకపోవడం వల్ల కార్మికులపై తీవ్ర ఒత్తిడి పెరుగుతోందని, దీనివల్ల సంస్థ నష్టాల బారిన పడే పరిస్థితులు ఏర్పడుతున్నా యని విమర్శించారు. సంస్థలో బకాయిల వసూళ్లపై ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఫలితంగా సంక్షేమ కార్యక్రమాల్లో జాప్యం జరుగుతోందన్నారు. గత రెండు సంవత్సరా ల్లో సంస్థ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా కేటాయించిన నిధులతో చేపట్టిన కార్యక్రమాల వివరాలను మళ్లీ డిపార్ట్మెంటల్ సమావేశాల్లో కార్మికులకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఏరియా స్టోర్స్, గనుల అవసరాల పేరుతో కొనుగోలు చేసి రెండు సంవత్సరా లకు పైగా ఉపయోగించకుండా నిల్వ ఉంచిన వస్తువులపై విజిలెన్స్ విచారణ జరపాలని కోరారు. రెండు నెలలకు ఒకసారి సమీక్ష సమావేశాలు నిర్వహిస్తామని చెప్పిన ప్రజాప్రతినిధుల హామీలు అమలు కాలేదని విమర్శించారు. ఆర్ఎల్సీ నిర్వహించిన ఎన్నికల కాలపరిమితి ముగి సిన నేపథ్యంలో అన్ని కార్మిక సంఘాలను సమానంగా సమావేశాల కు ఆహ్వానించాలని సూచించారు. సంస్థ అభివృద్ధికి యూనియన్ నాయకులు ఇస్తున్న సూచనలను యాజమాన్యం పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే డ్రైనేజీ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పరిపాలనా నిర్ణయాల్లో రాజకీయ జోక్యాన్ని నివారించాలని అన్నారు. ఏరియా, కార్పొరేట్ స్థాయి సేఫ్టీ కమిటీ సమావేశాలకు అన్ని యూనియన్ల కు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆడిట్ ప్రక్రియ పూర్తికాకముందే లాభాల ప్రకటన చేయడం అవివేకమని, పూర్తి ఆడిట్ అనంతరం సంస్థ బకాయిలు, లాభ నష్టాలపై శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. దీర్ఘకాలంగా ఒకేచోట కొనసాగుతున్న, ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులను బదిలీ చేయాలని, గనుల జీవితకాలం పెరిగేలా ప్రణాళికాబద్ధ చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికులు, అధికారులు పరస్పర సమన్వయంతో పని చేస్తేనే సంస్థ మరింత అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబార్ వెంకటస్వామి, ఏ. శంకర్, బ్రాంచ్ కార్యదర్శి కస్తూరి చంద్రశేఖర్, బ్రాంచ్ నాయకులు శ్రీపతి బానేష్, పేరుక సదానందం, చిగురు లక్ష్మణ్, జి. జనార్ధన్, బి.హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ అలర్ట్‌తో ఉక్కిరిబిక్కిరి అవుతున్న కోల్‌బెల్ట్

**11 గంటల నుంచి 4 గంటల వరకు బయటకు రావొద్దని హెచ్చరిక**

**మండు టెండలతో బేజారు అవుతున్న సింగరేణి కార్మికులు**

**మంచిర్యాల జిల్లా కేంద్రంలో రోడ్లపై తగ్గిన జనసంచారం ,వాహనాలు**

**మంచిర్యాల, మే 19 (ప్రజా జ్యోతి):** మండు టెండలతో సింగరేణి కార్మికులు బేజారు అవుతున్నారు .ఎపుడు రద్దీగా ప్రజలతో ,అన్ని రకాల వాహనాలతో రద్దీగా ఉన్నదే రోడ్లు ,మార్కెట్ ప్రాంతాలు బోసి బోయి దర్శనం ఇస్తున్నాయి. రెడ్ అలర్ట్‌తో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.ఉదయం 11 గంటల నుంచి 4 గంటల వరకు బయటకు రావొద్దని హెచ్చరికతో జన సంచారం తో పాటు వాహనాల రాకపోకలు తగ్గి పోయాయి . తెలుగు రాష్ట్రాల్లో ఎండలు రోజురోజుకూ దారుణంగా పెరుగుతున్నాయి. ఉదయం 9 గంటలకే భానుడు భగ్గుమంటుండగా, మధ్యాహ్నానికి రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రజల్లో ఆందోళన నెలకొంది. తెలంగాణలోని ఆదిలాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. కొన్ని ప్రాంతాల్లో 45 నుంచి 47 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లోనూ తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. అత్యవసర పరిస్థితులు తప్ప ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రజలు బయటకు రావొద్దని సూచించింది.

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో భగ్గుమంటున్న ఎండలు.....**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. ముఖ్యంగా మంచిర్యాల జిల్లా కోల్‌బెల్ట్ ప్రాంతాలైన గోలేటి, బెల్లంపల్లి, రామకృష్ణాపురం, మందమర్రి, శ్రీరాంపూర్, నస్పూర్ ప్రాంతాల్లో ప్రజలు, సింగరేణి కార్మికులు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉదయం నుంచే వేడి గాలులు వీస్తుండటంతో జనజీవనం స్తంభిస్తోంది. మధ్యాహ్నం సమయాల్లో రోడ్లపై ప్రజలు కనిపించని పరిస్థితి నెలకొంది. మండు టెండలతో సింగరేణి కార్మికులు బేజారు అవుతున్నారు .భానుడి భగభగలతో సింగరేణి కార్మికుల పరిస్థితి దయనీయంగా మారింది. ఒకవైపు మండుతున్న ఎండలు, మరోవైపు బొగ్గు గనుల్లో ఉక్కపోతతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఓపెన్‌కాస్ట్ గనుల్లో అయితే నేల నుంచి ఎగిసిపడుతున్న వేడి సెగలు కార్మికులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. చెమటలు కక్కుతూ విధులు నిర్వర్తిస్తున్న



కార్మికులు ఎండ తీవ్రతతో బేజారు అవుతున్నారు. హెల్మెట్, సేఫ్టీ కిట్‌లతో పనిచేయాల్సి రావడంతో మరింత ఉక్కపోత పెరుగుతోందని కార్మికులు వాపోతున్నారు. మధ్యాహ్న సమయంలో గనుల్లో పరిస్థితి మరింత తీవ్రంగా మారుతుండటంతో కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. వడదెబ్బతో ఆస్పత్రులకు పరుగులు తీస్తున్నారు .తీవ్ర ఎండల కారణంగా వడదెబ్బ బారిన పడుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. తలనొప్పి, అలసట, వాంతులు, అధిక దాహం, శరీర ఉష్ణోగ్రత పెరగడం వంటి లక్షణాలతో ప్రజలు ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. చిన్నారులు, వృద్ధులు, గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఇక సింగరేణి కార్మికులకు యాజమాన్యం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కార్మికులు కార్మిక సంగాల నాయకులు కోరుతున్నారు .సింగరేణి కార్మికుల కోసం ప్రత్యేక హీట్ యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. గనుల్లో చల్లని తాగునీరు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచడంతో పాటు మధ్యాహ్న షిఫ్టుల సమయాల్లో మార్పులు చేయాలని కోరుతున్నారు.

**తీవ్ర ఎండలపై సంబదిత అధికారుల సూచనలు.........**

ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లొద్దని, ఎక్కువగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు తీసుకోవాలని, తలపై గుడ్డ లేదా టోపీ ధరించాలని, పిల్లలు, వృద్ధులు ఎండలో తిరగకుండా జాగ్రత్త పడాలని, వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. రానున్న రోజుల్లో ఎండలు మరింత పెరిగే అవకాశముండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు

# ధాన్యం దిగుమతిలో అలసత్వం వద్దు

## అదనపు కలెక్టర్(రెవిన్యూ)వి.రాములు

**మంచిర్యాలరూరల్ మే19(ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లాలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు చేసిన వరి ధాన్యం దిగుమతిలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అధికారులను ఆదేశించారు.ఇందుకు అనుగుణంగా రైస్ మిల్లులు,గోదాముల వద్ద హమాలీల సంఖ్యను పెంచుకోవాలని సూచించారు.మంగళవారం ఆయన మందమర్రి మండలం అందుగులపేటలోని అంబికా సాయి రైస్ మిల్లు,హాజీపూర్ మండలం నర్సింగాపూర్‌లోని రాజరాజేశ్వరి గోదాము,కాసిపేట మండలం లోని ఏ.ఎం.సి. గోదాములను సంబంధిత తహసిల్దార్లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిబంధనల ప్రకారమే కొనసాగు తోందని తెలిపారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన రైస్ మిల్లులు,గోదాములకు తరలిస్తున్నామని,రవాణా శాఖ ఆధ్వర్యంలో



సరిపడా లారీలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.రైస్ మిల్లులు, గోదాముల వద్ద వేచి ఉన్న లారీల నుంచి ధాన్యాన్ని త్వరితగతిన దిగుమతి చేసుకోవాలని,కొనుగోలు ప్రక్రియ ఎలాంటి ఆటంకం లేకుండా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## నంది అవార్డు గ్రహీత కు సన్మానం



**దండేపల్లి,మే,19(ప్రజాజ్యోతి)**మండలం లక్ష్మీకాంతపూర్ గ్రామానికి చెందిన రాగిశెట్టి భీమయ్య ఇటీవల సాహితీ కళా రంగంలో జాతీయ స్థాయి లో నంది అవార్డు స్వీకరించిన సందర్భంగా మంగళవారం గ్రామస్తులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 30 ఏళ్లుగా పిల్లలకు సాహితీ రంగంలో సేవలు అందిస్తూ.. బుర్రకథ, ఒగ్గు కథ, లెజిమ్స్, ఏకపాత్రాభినయనాలు పిల్లలు,యువతకు శిక్షణ ఇస్తు ప్రజల్లో కళా చైతన్యాన్ని ప్రోత్సహిస్తున్నారని స్థానిక సర్పంచ్ చిలుకూరి మహేష్ పేర్కొన్నారు.ప్రాచీన కళలు చిరుతల రామాయణం, యక్షగానం, హరికథకు జీవం పోస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం శాలువాలు.. జ్ఞాపికలతో సత్కరించారు. పంచాయతీ కార్యదర్శి మానస, నాయకులు బాదినేని నారాయణ, చక్రపాణి, కాశెట్టి శంకరయ్య,జాబు తిరుపతి, గాజుల లవన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## జిష్ణుదత్తకు ఆత్మీయ వీడ్కోలు

**ఎస్టిపిపి సేవల్లో జిష్ణుదత్త విశేష కృషి:ఈడి చిరంజీవి**




**జైపూర్, మే 19 :ప్రజా జ్యోతి** జైపూర్ మండలంలోని సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం (ఎస్టిపిపి)లో రెగ్యులేటరీ అండ్ కమర్షియల్ విభాగంలో డీజీఎంగా విధులు నిర్వహించిన జిష్ణుదత్త కి మంగళవారం ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించారు. వ్యక్తిగత కారణాలతో సంస్థను వీడుతున్న సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఎస్టిపిపి ఈడి సిహెచ్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఈడి చిరంజీవి మాట్లాడుతూ.. జిష్ణుదత్త 2016లో పవర్ ప్లాంట్‌లో చేరి దాదాపు పదేళ్లపాటు రెగ్యులేటరీ కమర్షియల్ విభాగంలో విశేష సేవలు అందించారని కొనియాడారు.ప్లాంట్ కార్యకలాపాల్లో ఈ విభాగం కీలకపాత్ర పోషిస్తుందని, విద్యుత్ నియంత్రణ కమిషన్లు, ప్రభుత్వ సంస్థలతో సమన్వయం సాధిస్తూ ప్లాంట్ చట్టబద్ధ కార్యకలాపాలకు వారధిగా నిలుస్తుందని పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన టారిఫ్ పిటిషన్లు సిద్ధం చేసి సమర్పించడం, నిర్వహణ వ్యయాలను సమర్థవంతంగా వివరిస్తూ సంస్థ ప్రయోజనాలను కాపాడటంలో జిష్ణుదత్త పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు.ముఖ్యంగా ఆర్బిట్రేషన్‌లో ఉన్న టారిఫ్ పిటిషన్లను సకాలంలో సంబంధిత ఆధారాలతో సమర్పించడం ద్వారా సంస్థకు సుమారు రూ.1200 కోట్ల మేర ఆర్థిక భారం తప్పించారని వెల్లడించారు.అనంతరం పలువురు అధికారులు మాట్లాడుతూ జిష్ణుదత్త తో కలిసి పనిచేసిన అనుభవాలను గుర్తుచేసుకున్నారు. సంస్థ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్టిపిపి జీఎం ఎం. నరసింహారావు,జీఎం (పీసీఎస్– ఓఅండ్ఎం)ఎం. మదన్మోహన్, ఏజీఎం (పీసీఎస్) కే. సూర్యనారాయణ రాజు, డీజీఎంలు వేణుగోపాల్,వీరబ్రహ్మం,జనగామ శ్రీనివాస్,మహేందర్,రాజేష్, డీజీఎం (పర్సనల్)కిరణ్‌బాబు,ఈడీ ఎస్వో వెంకటయ్యతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సంస్థ మనుగడే లక్ష్యం.. నాణ్యతతోనే సింగరేణికి భవిష్యత్

శ్రీరాంపూర్ ఏరియాలో రెండో రోజు మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలు

ఎస్ఆర్పీ-3, ఎస్ఆర్పీ-1 భూగర్భ గనుల్లో అవగాహన కార్యక్రమాలు

ఉద్యోగులు సమిష్టిగా కృషి చేయాలని జీఎం మునిగంటి శ్రీనివాస్ పిలుపు





**మంచిర్యాల, 19, మే (ప్రజా జ్యోతి):** సంస్థ మనుగడే లక్ష్యం అని ,నాణ్యతతోనే సింగరేణికి భవిష్యత్ అని, ఉద్యోగులు సమిష్టిగా కృషి చేయాలని మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ పిలుపు నిచ్చారు .నిర్దేశిత ఉత్పత్తి, ఉత్పాదకత సాధనే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో ఉద్యోగులకు సంస్థ వాస్తవ పరిస్థితులు తెలియజేస్తూ వారిని చైతన్యపరిచే దిశగా సింగరేణి యాజమాన్యం నిర్వహిస్తున్న మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలు రెండో రోజు మంగళవారం శ్రీరాంపూర్ ఏరియా పరిధిలోని ఎస్ఆర్పీ-3, ఎస్ఆర్పీ-1 భూగర్భ గనుల్లో నిర్వహించారు. ఎస్ఆర్పీ-3 గనిలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ సంస్థ మనుగడ లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు. సంస్థ వాస్తవ స్థితిగతులు, నాణ్యత ప్రమాణాలు, బహిరంగ మార్కెట్లో నెలకొన్న పోటీ పరిస్థితులపై ఉద్యోగులకు కూలంకషంగా వివరించారు. గత ఆర్థిక సంవత్సరంలో నిర్దేశిత లక్ష్యాలలో కేవలం 74 శాతం మాత్రమే సాధించగలిగామని, అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి నెలలో 100 శాతం ఉత్పత్తి సాధించడం సంతోషకరమన్నారు. ఇదే ఒరవడిని కొనసాగిస్తూ ఈ ఏడాది నూటికి నూరు శాతం ఉత్పత్తి సాధించాలని ఆకాంక్షించారు. నాణ్యత విషయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, పోటీ మార్కెట్లో వినియోగదారులు ఇతర సంస్థల వైపు మొగ్గుచూపుతున్న నేపథ్యంలో నాణ్యమైన బొగ్గు ఉత్పత్తితో పాటు ఉత్పత్తి ఖర్చులను తగ్గించుకోవడం అత్యవసరమన్నారు. దేశంలో మరే సంస్థ కల్పించని సంక్షేమ కార్యక్రమాలు సింగరేణి అందిస్తోందని, లాభాల్లో ఉన్నప్పుడే బోనస్‌లు, సంక్షేమ పథకాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. అందుకు ప్రతీ ఉద్యోగి తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. ఎస్ఆర్పీ-3 గనిలో టీం-1 సభ్యులు సంస్థ స్థితిగతులు, ఆర్థిక పరిస్థితులు, గని పరిస్థితులపై ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఉత్పత్తి, ఉత్పాదకతపై డీజీఎం(ఐఈడీ) రాజన్న, డ్రిల్స్ మరియు యంత్రాల వినియోగంపై ఏరియా ఇంజనీర్ రమణరావు, ఆర్థిక వ్యవహారాలు మరియు లాభనష్టాలపై ఏజీఎం(ఫైనాన్స్) సుమలత, నాణ్యత ప్రాధాన్యతపై హనుమాన్ గౌడ్, రక్షణపై ఏఎస్ఓ విజయ్ కుమార్, సంక్షేమంపై డీజీఎం(పర్సనల్) ఎస్. అనిల్ కుమార్ ఉద్యోగులకు లోటుపాట్లు, అనుసరించాల్సిన విధానాలపై వివరించారు. సంస్థ ఎదుర్కొంటున్న సవాళ్లు, మనుగడ కోసం చేపట్టాల్సిన చర్యలపై కమిటీ కన్వీనర్ ఎస్‌వోటూ జీఎం ఎన్. సత్యనారాయణ దిశానిర్దేశం చేశారు. గుర్తింపు సంఘం అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మోతుకూరి కొమురయ్య సంస్థ అభివృద్ధే లక్ష్యంగా ఉద్యోగులు విధులు నిర్వహించాలని కోరారు. ఇక ఎస్ఆర్పీ గ్రూప్‌లోని మరో భూగర్భ గని ఎస్ఆర్పీ-1లో టీం-2 ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఉత్పత్తి, ఉత్పాదకతపై ఈఈ(ఐఈడీ) సాయికిరణ్, డ్రిల్స్ మరియు యంత్రాల వినియోగంపై ప్రాజెక్ట్ ఇంజనీర్ కృష్ణారావు, ఆర్థిక స్థితిగతులపై డిప్యూటీ ఫైనాన్స్ మేనేజర్ నరేష్, నాణ్యతపై అడిషనల్ మేనేజర్ మహేష్, సేఫ్టీపై అడిషనల్ మేనేజర్ అమర్నాథ్, సంక్షేమ కార్యక్రమాలపై డీవై పీఎం రాజేష్ ఉద్యోగులకు అవగాహన కల్పించారు. సంస్థ ఎదుర్కొంటున్న సవాళు సంస్థ మనుగడ కోసం చేపట్టాల్సిన చర్యలపై కమిటీ కన్వీనర్ ఆర్కే-7 గ్రూప్ ఏజెంట్ కూర్మ రాజేందర్ దిశానిర్దేశం చేయగా, జీఎం చర్చల ప్రతినిధి చంద్రమోహన్ ప్రతి ఉద్యోగి తమ విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.కాగా, బుధవారం టీం-1 ఆధ్వర్యంలో ఆర్కే-5 గనిలో, టీం-2 ఆధ్వర్యంలో ఆర్కే-ఎన్‌టీలో మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

# కెరీర్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్ డే విజయవంతం

## యువతకు ఉద్యోగ, నైపుణ్య అవకాశాలపై అవగాహన



**మంచిర్యాల, మే 19 (ప్రజా జ్యోతి):** "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా మంగళవారం మంచిర్యాలలోని ఏటీసీలో నిర్వహించిన "కెరీర్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్ డే" కార్యక్రమం విజయవంతంగా జరిగింది. జిల్లా పరిపాలన మరియు యువజన , క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి విద్యార్థులు యువత, ఉద్యోగార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు, స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ కోర్సులు, అగ్నివీర్ నియామకాలు, సాయుధ దళాలు మరియు పారామిలిటరీ ఉద్యోగ అవకాశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం వివిధ అంశాలపై ప్రత్యేక సెషన్లు నిర్వహించారు. అదేవిధంగా యువతలో పర్యాటక రంగంపై ఆసక్తి పెంపొందించేందుకు టూరిజం అవేర్‌నెస్ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. పర్యాటక రంగంలో ఉన్న ఉపాధి అవకాశాలు, శిక్షణా కార్యక్రమాలపై వివరాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 120 మందికి పైగా విద్యార్థులు, యువత పాల్గొని వివిధ కోర్సులు, ఉద్యోగ అవకాశాలపై సమాచారం తెలుసుకున్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన జిల్లా పరిపాలన, యువజన క్రీడల శాఖ అధికారులను అభినందించారు.

## విద్యావనరుల కేంద్రాన్ని తనిఖీ చేసిన సెక్టోరియల్ అధికారులు



**జన్నారం,మే19(ప్రజాజ్యోతి)** జన్నారం మండల విద్యావనరుల కేంద్రాన్ని మంగళవారం రోజున జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్లు భరత్ కుమార్, సత్తయ్య, కృష్ణమూర్తి, విజయలక్ష్మి లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల ప్రోగ్రెషన్ యాక్టివిటీ ని త్వరగా పూర్తి చేయాలని, వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థుల నమోదును ప్రభుత్వ పాఠశాలలలో 10 శాతం ఇంక్రీజ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎన్ విజయ్ కుమార్ గారు,ఎం.ఐ.ఎస్ కోఆర్డినేటర్ వెంకటేష్, సిఆర్పి లు నీలం శేఖర్, దయాకర్, శివకుమార్, రవి, బుచ్చయ్య మరియు మెసెంజర్ విజయ్ లు పాల్గొన్నారు

## గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్ పి వి టీకా



**నేరడిగొండ, మే 19 (ప్రజా జ్యోతి):** నేరడిగొండ మండల పరిధిలోని లింగట్ల, గుండుగూడ, చింతగూడ గ్రామాలకు చెందిన ఆడబిడ్డలకు మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయించారు. 2011 - 2012 సంవత్సరంలో జన్మించిన బాలికలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు ఈ వ్యాక్సిన్ ఎంతో దోహదపడుతుందని వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు.అర్హులైన ప్రతి ఆడబిడ్డకు ఈ వ్యాక్సిన్ ఇప్పించి, ఈ సువర్ణ అవకాశాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఏసీఎఫ్ విజయలక్ష్మి, సౌందర్య, ఆశా కార్యకర్త గంగామణి, సిడం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ కనక దుర్గమ్మ ఆలయాన్ని కుటుంబ సమేతంగా దర్శించుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**నేరడిగొండ, మే 19, (ప్రజా జ్యోతి)** బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మంగళవారం విజయవాడ కనకదుర్గ ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ లోని ప్రముఖ పుణ్య క్షేత్రం శ్రీ కనక దుర్గ అమ్మవారి ఆలయాన్ని కుటుంబ సమేతంగా దర్శించు కొని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రత్యేక పూజలు చేశారు.

# 21.49 లక్షల నకిలీ వరి విత్తనాల పట్టివేత

## మహారాష్ట్ర నుంచి తెలంగాణకు అక్రమ రవాణా.. నలుగురిపై కేసు నమోదు

## 30.7 టన్నుల విత్తనాలు, లారీ స్వాధీనం



**మంచిర్యాల, 19, మే (ప్రజా జ్యోతి):** రైతులను నకిలీ వరి విత్తనాలతో మోసం చేసి భారీ లాభాలు ఆర్జించేందుకు ప్రయత్నిస్తున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టును కోటపల్లి పోలీసులు రట్టు చేశారు. మహారాష్ట్ర నుంచి తెలంగాణకు అక్రమంగా తరలిస్తున్న 21.49 లక్షల విలువైన 30.7 టన్నుల వరి విత్తనాలను రాపన్‌పల్లి అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద పట్టుకుని సీజ్ చేసినట్లు జైపూర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) ఏ. వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. కోటపల్లి మండల వ్యవసాయ అధికారి సాయి కృష్ణ రెడ్డి అందించిన ముందస్తు సమాచారం, ఫిర్యాదు మేరకు కోటపల్లి ఎస్సై ఆధ్వర్యంలో రాపన్‌పల్లి చెక్‌పోస్ట్ వద్ద విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో మహారాష్ట్రలోని సిరోంచా ప్రాంతం నుంచి తెలంగాణలోని మనకొండూర్ వైపు వెళ్తున్న టి ఎస్ -29 టి బి -6555 నంబర్ గల లారీని ఆపి తనిఖీ చేశారు. లారీలో భారీగా లోడ్ చేసిన వరి విత్తనాలకు సంబంధించి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు, అధికారిక లేబుల్స్, ధృవీకరణ పత్రాలు, బిల్లులు లేవని గుర్తించారు. విత్తనాల ప్యాకింగ్ కూడా చట్టబద్ధంగా లేకపోవడంతో సీడ్స్ యాక్ట్-1966, సీడ్ కంట్రోల్ ఆర్డర్-1983 నిబంధనలను ఉల్లంఘిస్తూ తరలిస్తున్నట్లు నిర్ధారించారు. దీంతో లారీతో పాటు 30,700 కిలోల వరి విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. సీజ్ చేసిన విత్తనాల నాణ్యతను పరిశీలించేందుకు నమూనాలను హైదరాబాద్‌లోని ప్రభుత్వ అనుమతి పొందిన డీఎన్ఏ ఎఫ్‌పీ అండ్ టీసీఎం ల్యాబ్‌కు పంపించినట్లు ఏసీపీ తెలిపారు. ఈ అక్రమ రవాణా కేసులో నిబంధనలు ఉల్లంఘించిన కట్ల భద్రయ్య (లారీ డ్రైవర్), నిమ్మటి సతీష్ (సీడ్ ఆర్గనైజర్), జీఎన్‌వీ రామకృష్ణ (మేనేజింగ్ డైరెక్టర్, సోనం సీడ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్), పోలవేని రాజేష్ (లారీ యజమాని)లపై కోటపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. లాభాల కోసం నకిలీ, అనుమతులు లేని విత్తనాలను విక్రయించి రైతులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ ఏ. వెంకటేశ్వర్లు హెచ్చరించారు. నకిలీ విత్తనాల వల్ల పంటలు దెబ్బతిని రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలు ఎదుర్కొనే ప్రమాదం ఉందన్నారు. రైతులు కేవలం ప్రభుత్వ గుర్తింపు పొందిన డీలర్ల వద్ద మాత్రమే ధృవీకరిత విత్తనాలు కొనుగోలు చేసి తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో చెన్నూర్ రూరల్ సీఐ ఆర్. కృష్ణ, కోటపల్లి ఎస్సై రాజశేఖర్, మండల వ్యవసాయ అధికారి సాయి కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

-హెచ్ఈఓ రవీందర్



**నేరడిగొండ మే 19 (ప్రజా జ్యోతి):** మండలంలోని చించోలి గ్రామంలో మంగళవారం నాడు 'డీఏజేజీయూఏ' (దాజుగా) ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరానికి గ్రామస్థుల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ (హెచ్ ఈ ఓ) రవీందర్, ఎస్సీఆర్‌పీ ప్రకాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య నియమాలు పాటిస్తూ, వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ ( ఎం ఎల్ హెచ్ పి ) వైష్ణవి, ఏఎన్ఎం రాణి గ్రామంలోని రోగులకు పలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు ఈ సందర్భంగా సూచించారు. ఈ వైద్య శిబిరంలో ఆశా కార్యకర్త భూలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ (ఏ డబ్ల్యు టి ) లక్ష్మి, గ్రామ ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొని విజయవంతం చేశారు

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా వేముల రవీందర్ గౌడ్



**జైపూర్ మే 19 ప్రజా జ్యోతి** జైపూర్ మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా వేముల రవీందర్ గౌడ్‌ను నియమిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా విశ్వంభ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని రవీందర్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, కార్యకర్తల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని వేముల రవీందర్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయిలో మరింత బలంగా తీసుకెళ్లాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో గుడెల్లి శ్రీనివాస్ రెడ్డి, అంబల్ల రవీందర్ రెడ్డి, గోనే నర్సయ్య, కాసిపేట సతీష్, గుడుగుల సాగర్, మంతెన లక్ష్మణ్, ఉస్కామల్ల రవి, సుంకరి శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, ఇరిగిరాల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్య పరిశీలించిన చైర్‌పర్సన్




**రామకృష్ణాపూర్, మే 19(ప్రజా జ్యోతి):** 17వ వార్డు విద్యానగర్‌లో డ్రైనేజీ లీకేజీతో ఇబ్బంది పడుతున్న ప్రజల సమస్యను చైర్‌పర్సన్ డాక్టర్ గొడిసెల సంధ్యారాణి మంగళవారం పరిశీలించారు. వెంటనే మరమ్మత్తులు చేసి శాశ్వతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. త్వరలో కాంట్రాక్టు సిబ్బందితో రోడ్లు, డ్రైనేజీలు, లైటింగ్ పనులు చేపడతామని, మరిన్ని చెత్త డబ్బాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రామిడి కుమార్, యూత్ నాయకులు లక్ష్మీకాంత్, మణి, నవీన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సునీల్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ సంతోష్, వార్డు ప్రజలు సౌజన్య, మరియమ్మ పాల్గొన్నారు.

## మొక్కజొన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఆటంకాలు కలగకూడదు

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 19 ,(ప్రజాజ్యోతి ).** మొక్కజొన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, మంగళవారం సాయంత్రం, బైంసా మండలం మాటేగాం గ్రామంలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతూ ప్రతి రికార్డును స్పష్టంగా నిర్వహించాలన్నారు. పలు రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఇప్పటివరకు కేంద్రానికి వచ్చిన ధాన్యం, తూకం వేసి గోదాములకు తరలించిన ధాన్యం వివరాలను తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు తగిన సౌకర్యాలు కల్పించాలన్నారు. స్థానిక రైతులతో మాట్లాడుతూ, కొనుగోలుకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మొక్కజొన్న కొనుగోలు పై రైతుల ఎటువంటి ఆందోళన పడవలసిన అవసరం లేదని, సమయానికి ధాన్యాన్ని మొత్తం కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. అధికఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని, రైతులు తగిన చర్యలు తీసుకుంటూ జాగ్రత్తగా ఉండాలని వివరించారు. స్థానికంగా ఉన్న హమాలీలతో మాట్లాడుతూ, ధాన్యం తరలింపు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. షిఫ్టులవారీగా పనిచేస్తూ లోడింగ్ ప్రక్రియ చేయాలన్నారు. అధిక ఉష్ణోగ్రతల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆ తర్వాత స్థానిక గోదామును పరిశీలించారు. అనంతరం కోతుల్ గావ్ గ్రామంలో గల గోదామును పరిశీలించారు. గోదాము నిల్వ సామర్థ్యం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న స్థలాలలో ధాన్యపు సంచులు నిల్వ ఉంచుకోవాలని వివరించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, మార్క్ ఫెడ్ డీఎం మహేష్, తహసిల్దార్ శశి భూషణ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆదివాసీలను అణచి వేస్తోంది

**ఆదివాసీ కాంగ్రెస్ నేషనల్ కో ఆర్డినేటర్ కుసుమ్ ఆలం..ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షుడు డా నరేష్ జాదవ్**

**ఆదివాసులు తమ సంస్కృతిని కాపాడుకుంటూ నూతన టె క్నాలజీ అందిపుచ్చుకోవాలి**





**ఆదిలాబాద్ బ్యూరో, మే 19, (ప్రజా జ్యోతి)**లీడర్షిప్ డెవలప్మెంట్ మిషన్ కార్యక్రమం లో భాగంగా క్షేత్ర స్థాయిలో ఆదివాసి గూడాల పర్యటనలో భాగంగా మంగ ళవారం గుడి హత్నూర్ మండలం వైజాపూర్ గ్రామంలో ఆదివాసీ కాంగ్రెస్ నేషనల్ కో ఆర్డినేటర్ కుసుమ్ ఆలం పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదివాసీ లజల్ జంగల్ జమీన్‌ల పై ఉన్న హక్కులను కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కాల రాస్తోందని, అడవులను అంబాని, ఆదానిలకు కట్ట బెడు తోందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివాసీలపై మోడీది కపట ప్రేమ అని, మణిపూర్‌లో ఆదివాసులపై దాడులు జరిగడానికి మోడీ కారణమని ఆమె అన్నారు. మూల వాసు యినా ఆదివాసీలను వన వాసిల పేరుతో అడవులకు వారి చరిత్రను దూరం చేసే కు ట్ర చేస్తోందని అన్నారు. ఆది వాసీలకు కొమరం భీమ్, బిర్స ముండాల విగ్రహాలకు పూల మాలలు వేయడమే కాకుండా ప్రతివాదివాసి బిర్సా ముండా, కొమరం భీంలాగా తయార యి తమ హక్కుల కోసం పో రాటం చేయాలని పిలుపు నిచ్చారు. ఆదివాసుల హక్కులు సంస్కృతి సంప్రదాయాల పై రాహుల్ గాంధీ ప్రత్యేక ద్రుష్టి సారిస్తున్నారని ఆమె తెలిపారు. తదినంతరం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్ జాదవ్ మాట్లాడుతూ మొదటి నుండి ఆదివాసిల సంక్షేమం కోరుకు నే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, ఆదివాసీలకు భూములు పంచిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని, ఆదివాసీలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని ఆమె గుర్తు చేశారు. బీజేపీ పార్టీ పుట్టక ముందే భారతీయులు రామున్ని మొక్కు తున్నారని, తమ సంస్కృతి సంప్రదాయాలు కాపాడుకుంటూ వస్తున్నా రని, బిజెపి నాయకులు వచ్చి మాకు కొత్తగా చెప్పే అవసరం లేదని,రాముడి పేరుతో బీజేపీ మత రాజకీయాలు మానుకో ని దేశాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమాలు చేయాలి అని అన్నారు. బిజెపి మోడీ పరిపాల నలోదేశం పది సంవత్సరాలు వెనక్కి వెళ్లి పోయిందని నిత్యావసర సరకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, నాలుగు రాష్ట్రాల ఎన్నికల తర్వాత పెట్రోల్ ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్ర జల సంక్షేమం గురించే ఆలోచించే పార్టీ అని, ఆదివాసీ యువకులు బాగా చదువుకు ని ప్రశ్నించే తత్త్వం నేర్చుకోవా లి అని, ఆదివాసీలు అంటే సంస్కృతి సంప్రదాయాలు అని, ఆదివాసులు వారి సంస్కృతి సంప్రదాయాలు కాపాడు కొంటూ ఆధునిక సాంకేతికను అందుకోవాలి అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్ర మంలో వారి తో పాటు రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్ వైస్ చైర్మన్ సెడమాకి ఆనందరావు, ఆది లాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాం త్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మ న్ అల్లూరి సంజీవ రెడ్డి, ఇచ్చోడ మార్కెట్ కమిటీ చై ర్మన్ కుంర సత్యవతి కోటేష్, వైజాపూర్ గ్రామ సర్పంచ్ సీత బాయి - వెంకట్, జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సుధాకర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ లు గౌలి సంజయ్, బండి దేవ దాస్ చారి, ఆత్రం సుశీల, ఊయిక అనసూయ, లక్ష్మారెడ్డి, ధర్మపురి చంద్రశేఖర్, తులసి రామ్, జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ అగ్గు రమేష్ యాదవ్, గుడి హత్నూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు తొడసమ్ దౌలత్ రావు, మావల మండల అధ్య క్షులు కుదురు పాక సురేష్, సాత్నాల కాంగ్రెస్ మండలం అధ్యక్షులు కినక బాపు రావు, కాంగ్రెస్ మాజీ వర్కింగ్ ప్రెసి డెంట్ భూపల్లి శ్రీధర్, అంకత్ రవి, నగ్నత్ అప్ప, బాలాజీ పటేల్, చిట్యాల గంగన్న,ఆడే జైపాల్, మహేందర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు ప్రత్యేక తనిఖీలు

**బస్టాండ్, రైల్వే స్టేషన్, మార్కె ట్ ప్రాంతాలలో నార్కోటిక్ జాగిలం "రోమా"తో తనిఖీలు**

**మత్తు పదార్థాల విక్రయాలు, రవాణాపై కఠిన చర్యలు**

**ఆదిలాబాద్ బ్యూరో, మే 19, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ పట్టణంలోని బస్టాండ్, రైల్వే స్టేషన్, మార్కెట్ పరిసర ప్రాంతాలలో డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా, విక్ర యాలను అరికట్టేందుకు పోలీసు అధికారులు నార్కోటిక్ జాగిలం "రోమా" సహాయంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించా రు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు, బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. జి ల్లాలో మత్తు పదార్థాల నిర్మూ లనకు పోలీసులు నిరంతరం ప్రత్యేక చర్యలు చేపడుతు న్నారని, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగంపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.



## దిలావర్ పూర్ సర్పంచ్ పై ఫిర్యాదుపై, విచారణ ఎలాంటి తప్పిదాలు లేవన్న ఎంపీ ఓ రత్నాకర్ రావు




**ఖానాపూర్ మే 19( ప్రజా జ్యోతి )** ఖానాపూర్ మండలంలోని దిలావర్పూర్ గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం గ్రామసభ ఎంపీడీవో రాథోడ్ రాధ ఆధ్వర్యంలో జరిగింది ఈ సందర్భంగా దిలావర్పూర్ సర్పంచ్ పై అవకతవకలు జరిగినట్లు పలువురు సభ్యులు ఫిర్యాదులు అందజేశారు ఈ మేరకు మంగళవారం మండల పరిషత్ అధికారి చిక్యాల రత్నాకర్ రావు విచారణ చేపట్టాలన్న మేరకు దిలావర్పూర్ పంచాయతీలో పనుల అవకత వకలపై పూర్తి విచారణ మంగళవారం సభ్యుల సమక్షంలో నిర్వహించగా పనులకు సంబంధించిన రికార్డులలో, ఎంబిలలో ఎలాంటి తప్పిదాలు లేవని క్షనిక వేశంలో ఫిర్యాదు చేసినట్లు ఫిర్యాదు దారులు రాతపూర్వకంగా పత్రం ఇవ్వడంతో దిలావర్పూ ర్ గ్రామపంచాయతీలో ఎలాంటి అవకతవకలు జరగలేదని ఎంపీ ఓ చిక్యాల రత్నాకర్ రావు ప్రకటనలో తెలియజేశారు ఇందులో సభ్యులు రాజేశ్వర్,నరసయ్య అనిల్ కుమార్, ఎ,రాజ శేఖర్ లావణ్య, రాధా, రాజశ్రీ,సౌజన్య తో పాటు సర్పంచ్ మల్లేష్ ల సమక్షంలో విచారణ జరిపినట్లు ఎంపీ ఎవరు తెలిపారు

## నిరుద్యోగుల వయోపరిమితి 44 ఏళ్లకు పెంపు పట్ల హర్షం

**ఖానాపూర్ మే 19 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉద్యోగం కోసం ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్న యువతకు సంతోషకర వార్త తెలుపుతోంది 34 ఏళ్లకే ఉన్న ఉద్యోగ వయోపరిమితిని పదేళ్ల సడలింపుతో ఒక సంవత్సరం పాటు 44 ఏళ్లకు పెంచుతున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది దీంతో తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ యువతతో పాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మంచిర్యాల్ ఆసిఫాబాద్ ఆదిలాబాద్ నిర్మల్ జిల్లా ల నిరుద్యోగులు సంతోషం వ్యక్తం చేశారు గతంలోని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి అప్పట్లో పదేళ్లపాటు పెంచడం వల్ల వేలాది మంది నిరుద్యోగులు ఉద్యోగులయ్యారు ఈ క్రమంలోనే మళ్లీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాంగ్రెస్ ప్రభుత్వం వైయస్సార్ బాటలో పదేళ్లు నిరుద్యోగ యువతకు ఉద్యోగ సడలింపు చేయడం వల్ల అనేకమంది తెలంగాణ నిరుద్యోగులు ఉద్యోగులు కానున్నారని వారి కుటుంబాల్లో ఆశలు చిగురుస్తున్నాయి పదేళ్లపాటు తరలింపు చేయడం ముఖ్యం కాదు ఉద్యోగాలు భర్తీ చేయాలని నిరుద్యోగ యువత రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు స్థానిక శాసనసభ్యులను కోరుతున్నారు అయితే స్వర్గీయ వైయస్సార్ ముఖ్యమంత్రిగా 2008లో 44 గంటలకు సడలింపు వల్ల తండ్రి కొడుకులు, తల్లి బిడ్డలు,కలిసి డీఎస్సీ రాసిన సంఘటనలు అనేకం జరిగాయి మళ్లీ 18 సంవత్సరాల తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెంచడం గమనార్హం. అవకాశాన్ని ఏజ్ బార్ కి దగ్గరలో ఉన్న నిరుద్యోగులు వినియోగించుకొని ఉద్యోగం సంపాదిస్తారని ఆశిద్దాం.

# ఆదిలాబాదు పర్యాటక వైభవాన్ని ప్రపంచానికి చాటుదాం

## ఇన్ ఫ్లుయెన్సర్ రీల్స్ కాంపిటీ షన్'కు కలెక్టర్ రాజర్షిషా పిలుపు






**ఆదిలాబాద్ బ్యూరో, మే 19 (ప్రజా జ్యోతి)**ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పర్యాటక వారోత్సవాలలో భాగంగా వినూ త్నంగా 'ఇన్ఫ్లుయెన్సర్ రీల్స్ కాంపిటీషన్' నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. మంగళవారం మావలపార్క్‌లో నిర్వహించిన ప్రెస్‌టూర్ కార్యక్ర మంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో కలిసి సఫారీలో పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఆదిలాబాద్ జిల్లాలోని అద్భు తమైన ప్రకృతి సంపద, జలపాతాలు, చారిత్రక వైభవం, స్థానిక ఆదివాసీ సంస్కృతిని ప్రపంచవ్యాప్తంగా ఉన్న పర్యాటకులకు పరిచయం చేసేందుకు జిల్లా యంత్రాంగం సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ పోటీల నిర్వహణ వల్ల జిల్లా పర్యాటక ప్రాంతాలకు అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు లభించడమే కాకుండా, స్థానికంగా టెంట్ క్రియేటర్ల ప్రతిభ వెలు గులోకి వస్తుందని అన్నారు.ఈ పోటీలలో పాల్గొనేందుకు సోషల్ మీడియా ఇన్ఫ్లు యెన్సర్లు, కంటెంట్ క్రియేటర్లు, మీడియా ప్రతినిధులు, సోషల్ మీడియా హ్యాం డ్లర్స్ అందరూ అర్హులని స్పష్టం చేశారు. పోటీదారులు ఆదిలాబాదు జిల్లాలోని పర్యాటక ప్రాంతాలు, ప్రకృతి అందాలు, జల పాతాలు, చారిత్రక కట్టడాలు, సంస్కృతిని ప్రతిబింబించేలా రీల్స్‌లేదా వీడియోలను రూ పొందించాల్సి ఉంటుందని తెలిపారు. పోటీకి పంపే వీడియోలు తప్పనిసరిగా అత్యు త్తమ నాణ్యతతో కూడిన 4కె ఫార్మాట్ లో ఉండాలన్నారు. ఈ నెల మే 21 గురువారం ఉదయం 11 గంటల లోపు ఆ సక్తి గల క్రియేటర్లు తమ సొంత పెన్ డ్రైవ్ ద్వారా జిల్లా కేంద్రంలోని విద్యుత్ తరంగిణి ఫంక్షన్ హాల్ లో నేరుగా వీడి యోలను అందజేయాలన్నారు. సందేహాలు, సలహాల కో సం జిల్లా పర్యాటక శాఖ అధికారి వి. రవికుమార్ -- 9440 816087, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఇ. విష్ణువర్ధన్ -- 91541 70902 లను సం ప్రదించవ చ్చని తెలిపారు.పోటీలో ఉత్త మ ప్రతిభ కనబరిచిన క్రియేటర్లకు జిల్లా యంత్రాంగం తరఫు న ప్రథమ బహుమతిగా 5,0 00/-, ద్వితీయ బహుమతిగా 4,000/-, తృతీయ బహుమతిగా 3,000/ - నగదు బహు మతులు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఆదిలాబాదు జిల్లా, పరిసర ప్రాంతాలలోని సోషల్ మీడియా ఇన్ ఫ్లుయె న్సర్లు, కంటెంట్ క్రియేటర్లు ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకుని జిల్లా పర్యాటకరం గాన్ని ముందుకు తీసుకెళ్లడంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# యువతలో నైపుణ్యాలు పెంపొందించడం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి




జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో మే 19, (ప్రజా జ్యోతి)** యువతలో నైపుణ్యాలను పెంపొందించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నా రు. 99 రోజుల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం జడ్పి సమావేశ మందిరంలో యువతకు కెరీర్ గైడెన్స్, స్కిల్ డెవలప్‌మెంట్ (నైపుణ్యాభివృద్ధి) పై నిర్వ హించిన ప్రత్యేక అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అ తిథిగా హాజరై జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభు త్వం యువతలో నైపుణ్యాలను పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించిందని, యువత కేవలం ప్రభుత్వ ఉద్యోగాల పైనే ఆధారపడకుండా ప్రైవేట్ రంగంలోని అవకాశాలను అంది పుచ్చుకోవాలన్నారు. జీవితంలో ఎప్పుడూ 'ప్లాన్-బి'తో సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఉట్నూరు ఏటిసి, ఐటిఐ లలో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి టాటా మోటార్స్ వంటి ప్రముఖ కంపెనీల్లో ఉచిత వసతితో పాటు రూ.17,0 00 ప్రారంభ వేతనంతో ఉద్యోగాలు లభిస్తున్నాయని తెలిపారు. అలాగే యువతకు మె రుగైన వసతులు కల్పించేందుకు ఈ ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ స్టడీ సర్కిల్‌కు సొంత భవనం కూడా మంజూరైందని వెల్ల డించారు. పోటీ పరీక్షల్లో, ఇంటర్వ్యూలలో రాణించడా నికి కమ్యూనికేషన్ స్కిల్స్, అర్థమెటిక్, రీజనింగ్, మెంట ల్ ఎబిలిటీ వంటి అంశాలు కీలకమని స్పష్టం చేశారు. యువత కనీసం 10వ తరగతి స్థాయి బేసిక్ మ్యాథమెటిక్స్‌పై పట్టు సాధించా లని, ప్రస్తుత సాంకేతిక యుగంలో ఆర్టిఫిషి యల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) పా త్ర పెరిగినందున, దీనిపై అవ గాహన పెంచేందుకు జిల్లాయు వత కోసం ప్రత్యేకంగా ఒకటి లేదా రెండు రోజుల సదస్సులు నిర్వహించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదే శించారు. అనంతరం జిల్లా యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" పోస్టర్‌ను ఆవి ష్కరించారు. తదుపరి యువ త నైపుణ్య శిక్షణ కేంద్రాలను నిర్వహిస్తున్న ప్రతినిధులను, అధికారులను ఈ సందర్భంగా కలెక్టర్ శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సదస్సు లో డివైఎస్ఓ శ్రీనివాస్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ మనోహర్, జిల్లా ట్రైబల్ స్పోర్ట్స్ ఆఫీసర్ పార్థసారథి, ఉట్నూరు, ఆది లాబాదు ఏటిసి ప్రిన్సిపాల్స్ శ్రీ నివాస్, శ్రీనివాస్, బీసీ, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్లు ప్రవీణ్, రమేష్, ఎన్ టి టి డేటా ప్రతి నిధి మల్లికార్జున్, కళా అకాడ మీ లెక్చరర్ వైష్ణవి, ఎన్‌లాప్స్ ఇండియా ప్రతినిధి ప్రణవి, యువతీ యువకులు, ఇతర అధికారులు, తదితరులు పా ల్గొన్నారు.

## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం



**నేరడిగొండ, మే 19 (ప్రజాజ్యోతి)** మండలంలోని కుమారి గ్రామంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి - గోవిందమ్మ కళ్యాణ మహోత్సవాన్ని మంగళవారం గ్రామస్తులు అత్యంత వైభ వంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విశ్వబ్రాహ్మణు ల ఆధ్వర్యంలో బ్రహ్మంగారి పల్లకి సేవను పెద్ద ఎత్తున ఊరే గించారు. మహిళల మంగళహారతులు, భక్తుల జయజయధ్వా నాల మధ్య ఊరేగింపు కోలాహలంగా సాగింది.మధ్యాహ్నం బ్ర హ్మంగారి ఆలయంలో వేదమంత్రాల సాక్షిగా పెండ్లి వేడుకలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ కళ్యాణాన్ని తిలకించడా నికి భక్తులు భారీగా తరలివచ్చారు. వేడుక అనంతరం భక్తులకు ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ టి. శంకర్, క్యాషియర్ వడ్ల ఇస్తారి, వైస్ చైర్మన్ టి. రమణయ్య, గ్రామ పెద్దలు నర్సయ్య,బ్రహ్మం, మహేందర్, గణేష్, సుంకరి రాములు, కమలాకర్,దినేష్‌తో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## సమయపాలన పాటిస్తూ సక్రమంగా విధులు నిర్వహించాలి

**ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన డిసి హెచ్ఎస్ డాక్టర్ యు కాశీనాథ్ వెల్లడి**





**ఖానాపూర్ మే 19( ప్రజా జ్యోతి)** సమ యపాలన పాటిస్తూ సక్రమంగా విధులు నిర్వహించాలని నిర్మల్ డిసిహెచ్ఎస్ఓ డాక్టర్ యుకాశీనాథ్ అన్నారు ఖానాపూర్ పట్టణంలో గల ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం సాయంత్రం తనిఖీ చేశారు జిల్లా కలెక్టర్ ద్వారా ప్రతి ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆప్ ద్వారా విధులు నిర్వహిస్తూ సమయానుకూలంగా హాజరును నమోదు చేసుకొని విధుల్లో రోగులకు మెరుగైన సేవలు అందించి సిబ్బంది సామరస్యంగా మెలిగ లన్నారు ఆసుపత్రిలోని అన్ని డిపార్ట్మెంట్లను క్షుణ్ణంగా పరిశీలించి పరిస్థితుల పట్ల పలు సూచనలు సంబంధిత వైద్య సిబ్బందికి సూచించారు ఎలాంటి సమస్యలు ఉన్న దృష్టికి తీసుకు వచ్చినట్లయితే మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని అన్నారు అధిక ఎండల వల్ల వడదెబ్బ సోకే ప్రమాదం ఉన్నందున ఆసుపత్రికి విచ్చేసిన ఓపీ పేషెంట్లను క్షుణ్ణంగా పరిశీలించి వైద్య సేవలు అందించాలని అన్నారు ఆసుపత్రిలోని సమస్యల పట్ల సూపరిడెంట్ వంశీ మాధవ్ ను అడిగి తెలుసుకున్నారు ఇందులో డాక్టర్ స్వర్ణ రెడ్డి మమత సౌమ్య రెడ్డి స్పందన సందీప్ సురేష్ సాయి కృష్ణ డాక్టర్లతోపాటు ఆసుపత్రి సిబ్బంది ఫార్మసిస్ట్ శ్రీనివాస చారి రెవెన్యూ శాఖ వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు

## బక్రీద్ పండుగ సందర్భంగా హిందూ మత పెద్దలతో పోలీసులు సమావేశం



**ఖానాపూర్ మే 19 (ప్రజాజ్యోతి )**రానున్న బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతలు కాపాడేందుకు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఆదేశాల మేరకు, నిర్మల్ డిఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో, నిర్మల్ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో పట్టణ ఇన్స్పెక్టర్ సమ్మయ్య, ఎస్ఐ లు సుమాంజలి,జ్యోతిమని,హిందూ మత పెద్దలతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పండుగ సమయంలగౌరవ భావనతో వ్యవహరించాలని, ఎలాంటి అపోహలు, వదంతులు నెంబర్ రాదని సూచించారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులు షేర్ చేయవద్దని, చట్టాన్ని చేతుల్లో తీసుకోవద్దని అధికారులు హెచ్చరించారు ఏదైనా అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు లేదా డయల్-100 కు సమాచారం ఇవ్వాలని డీఎస్పీ శ్రీనివాస్ కోరారు.

## తెలంగాణ గ్రామీణ బ్యాంకు రుణాలపై గ్రామస్తులతో అవగాహన సదస్సు



**లక్ష్మణ చాంద, మే 19 (ప్రజా జ్యోతి)**తెలంగాణ గ్రామీణ బ్యాంకు వారి ఆధ్వర్యంలో మంగళవారం రోజున చానపల్లి గ్రామస్తులకు ఆర్థిక అక్షరాస్యత, బ్యాంకు రుణాల రీపేమెంట్, రికవరీ వడ్డీ రేట్లు, ప్రభుత్వ రైతు బీమా పథకాలు, అలాగే బ్యాంకు డిపాజిట్ ప్రాముఖ్యత రైతులకు కలిగే లాభాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ రాజశేఖర్, ఫీల్డ్ ఆఫీసర్ ప్రశాంత్, గ్రామ సర్పంచ్ లక్ష్మీ సుదర్శన్, ఉప సర్పంచ్ గంగారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సఖి కేంద్రం పోస్టులకు ఇంటర్వ్యూలు

**పారదర్శకంగా భర్తీ: కలెక్టర్ హరిత**



**ఆసిఫాబాద్ మే 19 ప్రజా జ్యోతి** జిల్లా కేంద్రంలోని సఖి కేంద్రంలో ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన ఖాళీల భర్తీకి ఇంటర్వ్యూలు పారదర్శకంగా నిర్వహించినట్లు కలెక్టర్ కె.హరిత తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లో కమిటీ సభ్యులతో కలిసి ఇంటర్వ్యూలను పర్యవేక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ సఖి కేంద్రంలో ఖాళీ పోస్టులను ప్రతిభ ఆధారంగా భర్తీ చేస్తామన్నారు. సెంటర్ అడ్మినిస్ట్రేటర్ పోస్టుకు 8 మంది, న్యాయ సలహాదారుకు 4, కేస్ వర్కర్‌కు 6, ఐటీ అసిస్టెంట్-అకౌంటెంట్‌కు 6 మంది హాజరుకాగా, మల్టీపర్పస్ వర్కర్ పోస్టుకు 47 దరఖాస్తులు రాగా 32 మంది హాజరయ్యారని వివరించారు. అర్హులైన వారిని ప్రతిభ ఆధారంగా ఎంపిక చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి స్వరూపారాణి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జొన్నల కొనుగోలు వేగ వంతం చేయాలి

**అదనపు కలెక్టర్ ఆర్ ఎస్ చిత్రు**



**ఆదిలాబాద్ బ్యూరో,మే19 (ప్రజా జ్యోతి)** జొన్నల కొనుగోళ్లను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు అధికారులను ఆదేశించారు.మంగళవారం ఆదిలాబాదు మార్కెట్ యార్డులో జొన్నల కొనుగోలు ప్రక్రియను పరిశీలించి రైతుల తో మాట్లాడి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జొన్నల కొనుగోలు ప్రక్రియలో వేగం పెంచాలని, రైతులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. ముఖ్యంగా కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన కనీస వస తులు సదుపాయాలను కల్పించడం పై ప్రత్యేకంగా చ ర్చించారు. ధాన్యం రవాణాకు సంబంధించిన వాహనాల (ట్రా న్స్‌పోర్ట్) లభ్యత హమాలీల కొరత లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. జొన్నలు విక్రయించిన రైతులకు నగదు చెల్లింపులు (పేమెంట్స్) సకాలంలో, వేగంగా జరిగేలా చూడాలన్నారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వ యంతో పనిచేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మా ర్క్ ఫెడ్, మార్కెటింగ్, ఇతర అధికారులు, రైతులు, తదిత రులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా యువతకు నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక కార్యక్రమం





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 19 ,( ప్రజాజ్యోతి ).**ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా పట్టణంలోని రాజీవ్ గాంధీ సాంకేతిక శిక్షణ కేంద్రంలో యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం యువత నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు అధికారులు, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలు,నైపుణ్యాభివృద్ధి యువతకు అవగాహన కల్పించారు. రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అడ్వాన్సుడ్ టెక్నాలజీ లప్రాధాన్యత ఎక్కువగా ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుత సాంకేతికతకు తగ్గట్టుగా తమ నైపుణ్యాలను పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ కల్పనలో యువతకు ఏ విధంగా తోడ్పాటు అందిస్తుందో వివరించారు.ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహారెడ్డి, ఎల్డీఎం రాంగోపాల్, ఉపాధి కల్పన అధికారి విజయలక్ష్మి, ఐటిఐ అధ్యాపకులు, విద్యార్థులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కారులో మంటలు: తప్పిన ప్రాణాపాయం



**ఇచ్చోడ, మే 19 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని రాణి జిన్నింగ్ మిల్లు సమీపంలో మంగళవారం ఓ కారులో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. శ్రీచల్మా గ్రామానికి చెందిన ఫారూఖ్ అనే వ్యక్తి తన కుటుంబ సభ్యులతో కలిసి కారులో ఇచ్చోడ నుండి నిర్మల్ వైపు వెళ్తున్నారు. రాణి జిన్నింగ్ మిల్లు సమీపంలోకి రాగానే ఒక్కసారిగా కారు ఇంజన్ నుండి మంటలు రావడం గమనించారు. సమయస్ఫూర్తితో వ్యవహరించిన ఫారూఖ్ వెంటనే కారును నిలిపివేయగా, లోపల ఉన్న కుటుంబ సభ్యులంతా క్షణాల వ్యవధిలో కిందకు దిగి ప్రాణాలు దక్కించుకున్నారు. స్థానికులు వెంటనే ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించడంతో, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అప్పటికే కారు పాక్షికంగా దెబ్బతింది. సమయానికి అందరూ కిందకు దిగడంతో తృటిలో పెద్ద ప్రమాదం తప్పిందని, ఎవరికీ ఎలాంటి ప్రాణాపాయం జరగలేదని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

## ప్రజా సమస్యలపై జరిగే పోరాటాలలో కళాకారుల పాత్ర ఎంతో గొప్పది

**మలిదశ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ ప్రజానాట్యమండలి కళాకారుల పాత్ర అమోఘం**

**తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్**




మంచిర్యాల, 19, ,మే (ప్రజా జ్యోతి): తెలంగాణ ప్రజానాట్య మండలి నాలుగవ రాష్ట్ర మహాసభలు ఈ నెల 25, 26 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న నేపథ్యంలో బెల్లంపల్లి పట్టణం లోని భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో మహాసభల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ రేగుంట చంద్రశేఖర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై జరిగే పోరాటాలలో కళాకారుల పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. 1974 నుంచి ప్రజానాట్యమండలి ప్రజల చైతన్యం కోసం నిరంతరం పనిచేస్తోందని తెలిపారు.అనేక మంది కళాకారులు ఈ సంస్థ ద్వారా ఎదిగి సినిమా రంగంలోకి వెళ్లి గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ముఖ్యంగా మలిదశ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ ప్రజానాట్య మండలి కళాకారుల పాత్ర అమోఘమని ఆయన కొనియాడారు.ప్రజలను చైతన్యపరిచే శక్తి ప్రజా నాట్యమండలికే ఉందని, లక్షలాది మంది పాల్గొనే మహాసభలు కళాకారుల సహకారం లేకుండా విజయవంతం కావని అన్నారు. రానున్న కాలంలో ప్రజానాట్యమండలిని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.అలాగే సమాజంలో యువత చెడు మార్గాల్లో వెళ్లకుండా కాపాడేలా కళాజాతలు నిర్వహించాలని, ప్రజా సమస్యలపై ప్రజలను చైతన్యపరిచి ముందుకు నడిపే దిశగా కళాకారులు పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఆడపు రాజమౌళి, సీనియర్ నాయకులు చిప్ప నరసయ్య, బొంకూరి రామచందర్, రత్నం రాజన్న, గడ్డం రమేష్, బియ్యాల ఉపేందర్, చొప్పదండి కృష్ణ, మిట్టపల్లి మల్లేష్, పోతర్ల లింగయ్య, కొయ్యడ లింగయ్య, బబ్బెర రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మత్స్యకారుల ఆర్థి కాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

## ఆధునిక పద్ధతుల్లో చేపల పెంపకం చేపట్టాలి సదస్సులో జిల్లా కలెక్టర్ రాజర్షి షా

## సబ్సిడీపై వాహనాలు, ఐస్ బాక్సుల పంపిణీకి ప్రణాళి కలు





**ఆదిలాబాద్ బ్యూరో, మే 19 (ప్రజా జ్యోతి)** గిరిజన ప్రాంతాల్లోని మత్స్య కారుల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పేర్కొన్నారు. మంగళవారం మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఉట్నూర్‌లోని కేబీ కాంప్లెక్స్ పీఎంఆర్సీ భవనంలో గిరిజన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఉట్నూర్ ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ (పీఓ) మంద మకరంద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గిరిజన మత్స్యకారులు కేవలం సాంప్ర దాయ పద్ధతులకే పరిమితం కాకుండామత్స్య శాఖ అధికారులు సూచించే ఆధునిక చేపల పెంపక విధానాలను అలవర్చుకోవాలని సూచించారు. జిల్లాలోని గిరిజన జలాశయాలు, చెరువుల్లో మత్స్య సంపదను పెంచేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకా రాలు అందిస్తోందన్నారు. ప్రభుత్వం అంది స్తున్న వివిధ రకాల సబ్సిడీలు, రాయితీలను సద్వినియోగం చేసుకొని మత్స్య కారులు ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు. గిరిజన మత్స్య కారుల జీవనోపాధిని మెరుగుపరిచేందుకు అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులను కల్పించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. చేపల ఉత్పత్తి మాత్రమే కాకుండా వాటి రవాణా, మార్కెటింగ్‌కు కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మత్స్యకారులకు సబ్సిడీపై వాహనాలు, ఐస్ బాక్సుల పంపిణీకి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వెల్ల డించారు. సంఘాల్లోని ప్రతి సభ్యునికి ప్రమాద బీమా సౌక ర్యం కల్పించేలా చర్యలు తీసు కుంటామని అన్నారు. అనంతరం ఐటిడిఏ పీఓ మకరందం మాట్లాడుతూ, గిరిజనమత్స్య పారిశ్రామిక సహకార సంఘాల బలోపేతానికి ఐటిడిఏ తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. గిరిజన యువత ఆధునిక సాంకేతిక తను వినియోగించి మార్కెటింగ్ రంగంలో కూడా రాణించాలని సూచించారు. మధ్య వర్తుల ప్రమేయం లేకుండా నేరుగా విక్రయాలు చేపడితే అధిక లాభాలు పొందవచ్చన్నారు. గిరిజన ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు మత్స్యరంగంలో స్వయం ఉపాధి అవ కాశాలు కల్పించేందుకు ఐటి డిఎ ద్వారా ప్రత్యేక నిధులు కేటాయిస్తామని వెల్లడించారు. ఆధునిక వలలు, మోటార్ బోట్లు, ఇతర పరికరాల కొనుగోలుకు రాయితీ రుణాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి లాయక్ మొహమ్మద్దీన్, ఆర్డీవో కూనలా గంగాధర్, మత్స్య శాఖ అధికారులు, గిరిజన మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షు లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అటవీశాఖ అధికారులు పోడు రైతులను ఏమాత్రం వేధించవద్దు

## తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు

## చింతల మానేపల్లి, బెజ్జూర్ మండలాల్లో ప్రజా దర్బార్





**ఆదిలాబాద్ బ్యూరో, మే 19, (ప్రజా జ్యోతి)** అటవీ శాఖ అధికారులు, సి బ్బంది ఎవరు కూడా పోడు సాగు చేసుకుంటున్న రైతుల ను ఏమాత్రం వేధింపులకు గురి చేయవద్దని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ స భ్యులు ఆదేశించారు.కొము రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా సి ర్పూర్ నియోజకవర్గంలోని చింతలమానేపల్లి, బెజ్జూర్ మండల గ్రామలై న దిందా, కర్జవెల్లి పాపన్నపేట పోడు రై తులు గత 50సం"ల నుండి సేద్యం చేస్తున్న టువంటి భూ ముల చుట్టూ ఫారెస్ట్ అధికా రులు జేసిబితో ట్రెంచ్ తవ్విం చి ఇబ్బందులకు గురి చేస్తు న్నారని పోడు రైతుల పిర్యా దు మేరకు స్వయంగా పర్య టించి పోడు రైతులు, ఫారెస్ట్ అధికారులతో కలిసి రాష్ట్ర ఎ స్సి, ఎస్టీ కమిషన్ సభ్యురాలు కుస్రం నీలాదేవి, రాష్ట్ర ఎస్సి, ఎస్టీ కమీషన్ సభ్యులు రేణి కుంట్ల ప్రవీణ్, జిల్లా శంకర్, రాంబాబు నాయక్ లు ప్రజా దర్బార్ నిర్వహించారు.ఈ ప్ర జాదర్బార్ లో పోడు రైతుల ను అటవీశాఖ అధికారులు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయొద్దని,వచ్చే వర్షకాలంలో రైతులు సాగు చేస్తునటువంటి పంటలకు ఎలాంటి నష్టం కలి గించకూడదని ఆదేశాలు జారి చేశారు. ఈ సమస్య రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నదని త్వరలో ఈ సమస్య పై అటవీశాఖ మంత్రి కి,ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేట ర్ లతో సమావేశమై ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమ స్య పరిష్కారానికి కృషి చేస్తా మని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగ సందర్భంగా హిందూ మత పెద్దలతో సమావేశం



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 19 ,( ప్రజాజ్యోతి ).రానున్న బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతలు కాపాడేందుకు ఈరోజు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ ఆదేశాల మేరకు, నిర్మల్ డిఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో, నిర్మల్ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో పట్టణ ఇన్స్పెక్టర్ సమ్మయ్య, ఎస్ఐ లు సుమాంజలి,జ్యోతిమని,హిందూ మత పెద్దలతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పండుగ సమయంలో పరస్పర గౌరవ భావనతో వ్యవహరించాలని, ఎలాంటి అపోహలు, వదంతులు నమ్మవద్దని సూచించారు.సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులు షేర్ చేయవద్దని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని అధికారులు సూచించారు. ఏదైనా అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు లేదా డయల్-100 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## అక్రమ పశువుల రవాణాపై ఉక్కుపాదం

**శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి : మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్**



**మంచిర్యాల, 19,మే (ప్రజా జ్యోతి):** బక్రీద్ పండుగ నేపథ్యంలో అక్రమ పశువుల రవాణాపై ఉక్కుపాదం మోపుతామని మంచి ర్యాల డీసీపీ ఏ. భాస్కర్ హెచ్చరించారు. మంచిర్యాల డీసీపీ కా ర్యాలయంలో శాంతిభద్రతల పరిరక్షణ, అక్రమ పశువుల రవాణా నియంత్రణ, ప్రభుత్వ నిబంధనల అమలుపై స్లాటర్ హౌస్ నిర్వాహకులతో మంగళవారం సమావేశంను నిర్వహించారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. పశువుల కొనుగోలు, రవాణా, వధ ప్రక్రియల్లో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, కోర్టు మార్గదర్శకా లను తప్పని సరిగా పాటించాలని సూచించారు. రవాణా సమ యంలో జంతువులకు సరైన సంరక్షణ కల్పిస్తూ మానవత్వంతో వ్యవహ రించాలని, వాహనాల్లో అధిక సంఖ్యలో పశువులను ఎక్కించరాదని తెలిపారు. తనిఖీల సమయంలో పోలీసు, వెటర్నరీ, రవాణా శాఖ అధికారులకు పూర్తి సహకారం అందించాలని సూచించారు. చెల్లుబాటు అయ్యే పత్రాలు లేకుండా నకిలీ లేదా చెల్లని వెటర్నరీ సర్టిఫికెట్లు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. అనుమతి లేని ప్రదేశాల్లో జంతువుల వధ, బహిరంగ ప్రదేశాల్లో మాంసం విక్రయాలు, ప్రజలకు అసౌకర్యం కలిగించే విధంగా వ్యవహరించడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. అలాగే సోషల్ మీడియాలో మతపరమైన ఉద్రిక్తతలకు దారితీసే పోస్టులు, వీడియోలు, ఫోటోలు షేర్ చేస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు.ఈ సమావేశంలో బెల్లంపల్లి రూరల్ ఇన్స్పెక్టర్ హనూక్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, శ్రీరాంపూర్ సీఐ అశోక్ కుమార్, జైపూర్ సీఐ నవీన్, బెల్లంపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, మందమర్రి సీఐ పర్స రమేష్, తాండూర్ సీఐ దేవయ్య, ఎస్ఐలు మరియు స్లాటర్ హౌస్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ బోధనకు చర్యలు

**విద్యా ప్లస్ ద్వారా ఏఐతో బోధన: కలెక్టర్ హరిత**



**ఆసిఫాబాద్, మే 19** ప్రజా జ్యోతి ప్రభుత్వం విద్యారంగ బలోపేతం దిశగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్యా బోధనకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ కె.హరిత తెలిపారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ యువరాజ్‌తో కలిసి డిజిటల్ బోధనపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు డిజిటల్ తరగతుల ద్వారా నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. 'విద్యా ప్లస్' ప్రాజెక్టు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను డిజిటలైజ్ చేసి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా విద్యా బోధన అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ విధానం ద్వారా స్మార్ట్ మూల్యాంకనాలు, ఉపాధ్యాయులకు సహాయక వ్యవస్థలు, తరగతి గదులపై పర్యవేక్షణ, డిజిటల్ లెర్నింగ్ వర్క్ ఫ్లో అందుబాటులోకి రానున్నాయని వివరించారు. అనంతరం సమగ్ర ప్రాజెక్టు అమలుపై అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ ధరల పెంపు వెనక్కి తీసుకోవాలి

**మోడీ సర్కారుపై న్యూడెమోక్రసీ ధ్వజం**



**ఆసిఫాబాద్ మే 19 ప్రజా జ్యోతి** పెట్రోల్, డీజిల్, కమర్షియల్ గ్యాస్‌పై కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎండీ చాంద్ పాషా డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన పార్టీ పట్టణ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెట్రోల్ లీటరుకు రూ.3.24, డీజిల్‌కు రూ.3.14, కమర్షియల్ గ్యాస్‌పై రూ.998 పెంచడంతో పేద, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతో నిత్యావసరాల ధరలు, రవాణా చార్జీలు పెరిగి కొనుగోలు శక్తి పడిపోతుందని తెలిపారు. రష్యా నుంచి చౌకగా ఆయిల్ తెప్పించుకోకుండా అమెరికా ఒత్తిడికి లొంగి అధిక ధరలకు దిగుమతి చేసుకుని భారాన్ని ప్రజలపై వేస్తోందని విమర్శించారు. 12 ఏళ్ల మోడీ పాలనలో చమురు ద్వారా 30 లక్షల కోట్లు ప్రజల నుంచి దోచుకున్నారని ఆరోపించారు. అంతర్జాతీయంగా ధరలు తగ్గినా కేంద్రం తగ్గించకుండా సుంకాలు, సెస్‌ల పేరుతో వసూలు చేస్తోందన్నారు. గ్యాస్ ధరలతో హోటల్ రంగం కుదేలై పేదలు ఉపాధి కోల్పోతున్నారని చెప్పారు. ఆర్థిక సంక్షోభానికి కారణమైన ప్రధాని మోడీ రాజీనామా చేసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు వి.వీరన్న, జగజంపుల తిరుపతి, బౌరే కళ్యాణ్, జగజంపుల తరుణ్ పాల్గొన్నారు.

## 24 గంటలూ అందుబాటులో ఉండాలి

**అత్యవసర సేవల్లో నిర్లక్ష్యం వద్దన్న క్లస్టర్ మేనేజర్**



**ఆసిఫాబాద్, మే 19ప్ర జా జ్యోతి** ఆదిలాబాద్ క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ సమ్రాట్ మంగళవారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని 108, 102 అంబులెన్స్‌లను ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంబులెన్స్‌లలోని అన్ని వైద్య పరికరాల పనితీరును, మందులు, ఆక్సిజన్ సిలిండర్లు, ఐస్ ప్యాక్‌లు సరిగా ఉన్నాయో లేదో క్షుణ్ణంగా పరిశీలించారు. అంబులెన్స్ లాగ్ బుక్స్, కేసు షీట్లు, ఇతర రికార్డులను కూడా తనిఖీ చేశారు. వేసవి దృష్ట్యా వడదెబ్బ బాధితులు వస్తే ఐస్ ప్యాక్‌లతో ప్రథమ చికిత్స చేసి, అవసరమైన సంరక్షణను అంబులెన్స్‌లోనే అందించాలని సిబ్బందికి సూచించారు. ప్రతి అత్యవసర పరిస్థితిలోనూ అంబులెన్సులు అందుబాటులో ఉండాలని, సిబ్బంది 24 గంటలూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వడదెబ్బ తగల కుండా సిబ్బంది కూడా తగు జాగ్రత్తలు పాటిస్తూ బాధితులకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ తనిఖీల్లో ఈఎంటీ సతీష్, పైలట్ సాయి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు చొరవతో రోడ్డుకు అడ్డంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ షిఫ్ట్



**మంచిర్యాల, 19,మే (ప్రజా జ్యోతి):**మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 38వ డివిజన్ పరిధిలోని శ్రీ శ్రీ నగర్ రోడ్ నెంబర్--6, రాజరాజేశ్వరి కాలనీ ఫేజ్--3 నుంచి వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న ఎలక్ట్రికల్ ట్రాన్స్‌ఫార్మర్ కారణంగా స్కూల్ బస్సులు, ఇతర వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు తెలిపారు. ఈ సమస్యను ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా 38వ డివిజన్ కార్పొరేటర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి విజయరాణి తిరుపతి మేయర్, మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసి మున్సిపాలిటీ నుంచి డీడీ కట్టించి ట్రాన్స్‌ఫార్మర్‌ను వేరే ప్రాంతానికి షిఫ్ట్ చేయించారు. దీంతో స్థానిక ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు, కార్పొరేటర్ విజయరాణి తిరుపతికి కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామ పంచాయతీల్లో ఆకస్మిక తనిఖీలు

**అధికారులను అప్రమత్తం చేసిన అదనపు కలెక్టర్**



**జైపూర్ మే 19** ప్రజాజ్యోతి జైపూర్ మండలంలోని టేకుమట్ల, షెట్‌పల్లి, కుందారం,గంగిపల్లి గ్రామ పంచాయతీలను మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య ఆకస్మికంగా తనిఖీలు చేశారు.గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు మెరుగ్గా నిర్వహించాలని అధికారులకు సూచించారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని, కంపోస్టు ఎరువు తయారీపై దృష్టి పెట్టాలని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి జూన్ 2లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. దాంతోపాటు వద్ద కొనుగోలు కేంద్రం మినరల్ వాటర్ ప్లాంట్‌ను తనిఖీ చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. కుందారంలో ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలకు తాగునీరు, నీడ వంటి వసతులు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ ధర్మారాణి, ఎంపీడీవో సత్యనారాయణ,ఎంపీ ఓ బాపురావు తదితరులు పాల్గొన్నారు.

## కోల్ ఇండియా ప్రధాన కార్యాలయంలో సింగరేణి సీవీఓ భేటీ

**పారదర్శకత, జవాబుదారీ తనం, విజిలెన్స్ వ్యవస్థల బలోపేతంపై చర్చ**





**మంచిర్యాల, 19, మే (ప్రజా జ్యోతి ):** కోల్ ఇండియా లిమిటెడ్ ప్రధాన కార్యాలయంలో కోల్ ఇండియా చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బ్రజేష్ కుమార్ త్రిపాఠి, ఐఆర్ఎస్‌ను సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న జాదవ్, ఐఆర్‌టీఎస్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఇరు సంస్థల్లో విజిలెన్స్ వ్యవస్థలను మరింత సమర్థవంతంగా అమలు చేయడం, పారదర్శకతను పెంపొందించడం, జవాబు దారీతనంతో కూడిన పరిపాలన అందించడం వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.అలాగే బొగ్గు రంగంలో అవినీతి నిరోధక చర్యలు, నిష్పక్షపాత విధానాలు, ఆధునిక పరిపాలనా పద్ధతులు, కార్యనిర్వహణలో సమర్థత పెంపు కోసం చేపడుతున్న పలు కార్యక్రమాలపై పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నారు.కోల్ ఇండియా సీవీఓ బ్రజేష్ కుమార్ త్రిపాఠి బొగ్గు రంగంలో పారదర్శకత, జవాబు దారీతనం, పరిపాలనా వ్యవస్థల బలోపేతానికి చేపడుతున్న పలు సంస్కరణాత్మక చర్యలను వివరించారు. ఈ భేటీ ఇరు సంస్థల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు, నైతిక విలువలతో కూడిన పరిపాలనకు దోహదపడేలా విజిలెన్స్ వ్యవస్థల అభివృద్ధిపై పరస్పర చర్చలకు వేదికగా నిలిచింది.

## ఈ నెల 22 న ప్రతిభ కనబర్చిన పదవ తరగతి విద్యార్థులకు సన్మానం

**అనసూయ పవార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పురస్కారాలు అందజేత ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 19 ,( ప్రజాజ్యోతి).** భైంసా నియోజక వర్గంలోని ప్రభుత్వ ప్రైవేటు, పాఠశాలల్లో పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల కు ఈనెల 22న శుక్రవారం సాయంత్రం 4 గంటలకు అనసూ య ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్ర మం ఉంటుందని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియ జేశారు.భైంసాలోని ఎస్. ఎస్. జిన్నింగ్ ఫ్యాక్టరీలో ఈ కార్యక్ర మం ఉంటుందన్నారు. ప్రతి పాఠశాల నుండి ప్రథమ ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు రావాల్సిందిగా కోరారు. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు హాజరు కావాలన్నారు. విద్యార్థులను చదువుల్లో ప్రోత్స హించేందుకు ప్రతి సంవత్సరం ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మని, చెప్పారు.

## తెలంగాణ ఉద్యమ కారుల వేదిక ఆధ్వర్యం లో ఉద్యమకారుల సంక్షేమకమిటీ సభ్యులు ఎమ్మెల్సీ కోదండరాం రెడ్డి కు

**పూల బొకే అందించి శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించిన ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ, వైస్ చైర్మన్ తోడేటి శంకర్ గౌడ్:**




**మే 19 సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** తెలంగాణ ఉద్యమకారుల వేదికఆధ్వర్యంలో ఉద్యమ కారుల రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ, వైస్ చైర్మన్ తోడేటి శంకర్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఉద్యమ కారుల సంక్షేమ కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ కోదండరాం రెడ్డి కు మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకే అందజేసి అభినందించారు.శాలువా తో ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం ఉద్యమకారుల సంక్షేమ కమిటీ సభ్యులు ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరామిరెడ్డి తో ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ, వైస్ చైర్మన్ తోడేటి శంకర్ గౌడ్ మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమంలో సర్వం కోల్పోయి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని ఎన్నో అవమానాలు భరించి తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా పలు నిరసన కార్యక్రమాలు ధర్నాలు నిరాహార దీక్షలు వంటావార్పు రోడ్ జామ్ చేసి కేసుల పాలైన నిజమైనఉద్యమకారులకు న్యాయం చేయాలని, కోరారు. ఉద్యమకారు లను సత్వరమే ఆదుకోవాలని సూచించారు. తెలంగాణ ఉద్యమకారు లు దీనస్థితిలో ఉన్నారని, చాలామంది ప్రాణాలు కోల్పోయారని,ఇప్పటి కైనా నిజమైన ఉద్యమ కారులను గుర్తించి న్యాయం చేయాలని ఉద్యమకారుల సంక్షేమం కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిటీ సభ్యులు ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరామిరెడ్డి కు తెలంగాణ ఉద్యమ కారుల వేదిక రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ, వైస్ చైర్మన్ తోడేటి శంకర్ గౌడ్ కోరారు. సానుకూలం గా స్పందించిన ఉద్యమ కారుల సంక్షేమ కొరకు ఏర్పాటైన కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ కోదండరామిరెడ్డి తప్పకుండా నిజమైన ఉద్యమ కారులను గుర్తించి వారిని ఆదు కోవడం జరుగుతుందని అన్నారని నరాల సత్యనారాయణ తోడేటి శంకర్ గౌడ్ తెలిపారు.

## పలు గిరిజన గ్రామాలను ఎంపీడీవో రాథోడ్ రాధా బృందం

**మంత్రి పర్యటన సందర్భంగా సందర్శన**



**ఖానాపూర్ మే 19( ప్రజాజ్యోతి)** ఖానాపూర్ మండలంలోని అడవి సారంగాపూర్ గ్రామపంచాయతీ తో పాటు జిల్లెడు గుంట,రాజుల మడుగు, గోండు గూడ,తదితర గ్రామాలను ఎంపీడీవో రాథోడ్ రాధా ఎంపీవో చిక్యాల రత్నాకర్ రావు తోపాటు సర్పంచ్ గ్రామ పెద్దలు పటేల్స్ మంగళవారం సందర్శించారు పైలట్ ప్రాజెక్టు ప్రారంభోత్సవం సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి పర్యటన దృష్య ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు గిరిజన గ్రామాలు నెలకొన్న సమస్యలు అన్నింటిని క్రోడీకరించి అక్కడి సౌకర్యాలు మెరుగుపరిచేందుకు మంత్రికి నివేదించనున్న దృశ్య సందర్శించామని ఇందులో భాగంగా ప్రతి హ్యాబిటేషన్ గిరిజన తండాలు గ్రామాలు తిరిగి అక్కడ మౌనిక వసతులు తెలుసుకున్నామన్నారు

## తెలంగాణలో 2029 ఎన్నికల్లో బీసీ ముఖ్యమంత్రి కావాలి

**బీసీ జాతీయ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ను టిఆర్ఎస్(డి) పార్టీ. లో ఆహ్వానిస్తున్నాం**

**తమ పార్టీ అధికారంలోకి వస్తుంది, ముఖ్యమంత్రిగా జాజుల శ్రీనివాస్ గౌడ్ ప్రకటిస్తాం:**

**టిఆర్ఎస్ (డి)పార్టీ వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ:**



**మే 19, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ వ్యవస్థా పకులు రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ, మాట్లా డుతూ.. టిఆర్ఎస్ (డి) పార్టీ సమాజిక తెలంగాణ బహుజన వాదంతో ముందుకు వెళుతుందని పత్రిక ప్రకటనలో తెలిపారు. 2029 ఎన్నికల్లో తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రి కావాలి అన్నారు. టిఆర్ఎస్(డి) పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ తో కలిసి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పువగృహ నివాసానికి వెళ్లి రెండు గంటలపాటు వారితో సుదీర్ఘంగా చర్చించడం జరిగిందని అన్నారు. టిఆర్ఎస్ (డి)పార్టీలో రావాల్సిందిగా ఆహ్వా నించారు. సానుకూలంగా స్పందించిన జాజుల శ్రీనివాస్ గౌడ్ భవిష్యత్తు లో ఆలోచించి నిర్ణయం తీసుకుంటానని తెలియ జేశారని టిఆర్ఎస్ (డి) పార్టీ అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలిపారు. వారు కూడా తమ పార్టీకి అనేక విలువైన సూచనలు సలహాలు ఇచ్చారని తెలిపారు.జాజుల శ్రీనివాస్ గౌడ్ తమ పార్టీలోకి వస్తే తెలంగాణ ముఖ్యమంత్రిని చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం టిఆర్ఎస్ (డి) పార్టీ వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు, నరాల సత్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ తో కలిసి మాట్లాడుతూ.. టిఆర్ఎస్ (డి) పార్టీ ఆశయం, ఆలోచన బీసీ ముఖ్య మంత్రే అన్నారు. సామాజిక తెలంగాణ, బహుజన వాదంతో తమ పార్టీ ప్రజల్లోకి విస్తృతంగా ముందుకు వెళ్తుందని అన్నారు.

## రైతులకు రూ.5కే మధ్యాహ్న భోజనం

**ఆదిలాబాద్ మార్కెట్ యార్డు లో ప్రత్యేక వసతి**

**ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి**



**ఆదిలాబాద్ బ్యూరో, మే 19, (ప్రజా జ్యోతి)** రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఆదిలాబాద్ వ్యవసాయ మా ర్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రై తులకు రూ.5కే మధ్యాహ్న భోజనం అందించే కార్యక్రమా న్ని సోమవారం మార్కెట్ యార్డులో వ్యవసాయ మార్కె ట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీ కాంత్ రెడ్డి పాలకవర్గ సభ్యు లతో కలిసి ప్రారంభించారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ సౌజన్యంతో, ఇస్కాన్ సొసైటీ సహకారంతో చేపట్టిన ఈ కా ర్యక్రమం ద్వారా మార్కెట్ యార్డుకు వచ్చే మొక్కజొన్న, జొన్న రైతులకు తక్కువ ధరకే మధ్యాహ్న భోజనం అందించ నున్నట్లు చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా మా ర్కెట్ యార్డులో అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కమిటీ కృషి చేస్తోంద ని పేర్కొన్నారు. రైతుల కోసం అహర్నిశలు శ్ర మిస్తున్నామని, మార్కెట్ యా ర్డుకు వచ్చే ప్రతి రైతుకు మౌలిక వసతులు, తాగునీరు, విశ్రాంతి సౌకర్యాలతో పాటు భోజన వసతి కూడా అందుబాటులో ఉంచుతున్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్ర మంలో మార్కెట్ కమిటీ కా ర్యదర్శి వై. గజానంద్, మార్కె ట్ సి బ్బంది, ఇస్కాన్ సొసైటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## దినసరి కూలీల వేతనం 20% పెంపు

**కమిటీ తీర్మానించినట్లు కలెక్టర్ హరిత వెల్లడి**



**ఆసిఫాబాద్ మే 19 ప్రజా జ్యోతి** అసంఘటిత రంగ తాత్కాలిక కార్మికులు, దినసరి కూలీలకు 2026–27 ఆర్థిక సంవత్సరానికి దినసరి వేతనం 20 శాతం పెంచుతూ కమిటీ తీర్మానించినట్లు జిల్లా కలెక్టర్ కె.హరిత తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామీణాభివృద్ధి, అటవీ, గిరిజన సంక్షేమ, ఆర్ అండ్ బీ, విద్యుత్, ఎస్సీ, బీసీ సంక్షేమ, వ్యవసాయ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖల అధికారులు, జడ్పీ సీఈఓ, ఎస్ఈ, సీపీఓలతో కమిటీ సమావేశం జరిగింది. కలెక్టర్ మాట్లా డుతూ గతంలో 2022–23లో దినసరి వేతనం పెంచామని, మూడేళ్ల తర్వాత ప్రస్తుతం 20 శాతం పెంపునకు నిర్ణయించామ న్నారు. ఈ పెంపుతో నైపుణ్యం లేని, కొంతమేర నైపుణ్యం ఉన్న, నైపుణ్యం గల కూలీలందరికీ లబ్ధి చేకూరుతుందని తెలిపారు. సమావేశంలో సహాయ కార్మిక అధికారి క్రాంతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నేటి దేశ రాజకీయాల్లో యువత రావాలి.
# యువతరం ద్వారానే దేశ రాజకీయాలో మార్పు వస్తుంది

## ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న యువత రాజకీయాల్లోకి వస్తే అభివృద్ధి బాటలు వేయవచ్చు

## రవీందర్ రాజకీయ ప్రస్థానంబినేటి యువతకు స్ఫూర్తిదాయకం:



**మే 19, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** నేటి దేశ రాజకీయల్లోకి యువత రావాలని, యువతరాం ద్వారానే దేశ రాజకీయల్లో మార్పులు వస్తాయని ఎంతోమంది రాజకీయవేత్తలు, మేధావులు కోరుకుంటున్నారు. చదువుకున్న యువత, ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న యువత రాజకీయాల్లో వస్తే అభివృద్ధికి బాటలు వేయొచ్చు అనేది నిజం. విద్యార్థి నాయకుడి స్థాయి నుండి రాజకీయ నాయకుడిగా ఎదిగిన యువకుడి ప్రస్థానం గురించి తెలుసుకుందాం. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం గోలేటి గ్రామానికి చెందిన యువ నాయకుడు దుర్గం రవీందర్. ఒక వైపు విద్యార్థిగానే చదువుకుంటూ, మరోవైపు సీపీఐ పార్టీ అనుబంధ విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ లో చేరి 2009 సం,,లో రెబ్బెన మండల కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టడం జరిగింది. అనంతరం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సహాయ కార్యదర్శిగా, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా, నూతన జిల్లాల ఏర్పాటు అనంతరం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. సీపీఐ పార్టీ మండల కార్యదర్శిగా, జిల్లా కార్యవర్గ సభ్యునిగా పని చేశారు. ప్రస్తుతం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కో-కన్వీనర్ గా మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా బాధ్యతలు నిర్వహిస్తున్నా దుర్గం రవీందర్ తో మన లక్ష్యం న్యూస్ ముఖాముఖి నిర్వహించింది. రవీందర్ రాజకీయ ప్రయాణాన్ని వారి మాటల్లోనే తెలుసుకుందాం.

### తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో రవీందర్ పాత్ర

2009 లో ప్రారంభమైన తెలంగాణ ఉద్యమంలో పాల్గొని జైలు జీవితం గడిపాను. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితేనే యువకులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అనేక పోరాటాలు నిర్వహించడం జరిగింది.

### విద్యార్థి సంఘం నాయకునిగా రవీందర్ పోరాటాలు

ప్రభుత్వ విద్యా పరిరక్షణ కొరకు, పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని, స్కాలర్ షిప్ లు, ఫీజు రీయింబర్స్ మెంట్ లు విడుదల చేయాలని, సంక్షేమ వసతి గృహల్లో సౌకర్యాలు కల్పించాలని అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాను. సంక్షేమ వసతి గృహాలో సమస్యలు పరిష్కరించాలని నిరసన నిద్ర కార్యక్రమాలు, జిల్లా వ్యాప్తంగా సైకిల్ జాత నిర్వహించాము. గోలేటి సింగరేణి పాఠశాలను మూసివేసే ప్రయత్నం జరిగినప్పుడు నిరాహారదీక్ష చేసి పాఠశాలను కాపాడుకోవడం జరిగింది. సింగరేణి పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ఏర్పాటు చేసే వరకు అనేక పోరాటాలు చేసి గోలేటి సింగరేణి పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ఏర్పాటు చేయించడం జరిగింది. రెబ్బెన ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సొంత స్థలం కేటాయించి భవనం నిర్మించాలని 9 రోజులు నిరాహారదీక్ష చేసి కళాశాలకు భవనం ఏర్పాటు అయ్యేలా కృషి చేశాను. పది సంవత్సరాల పాటు విద్యార్థుల సమస్యలపై విద్యార్థి ఉద్యమాలు నిర్వహించారు.

### ప్రజా సమస్యలపై రవీందర్ చేసిన పోరాటం

గోలేటి గ్రామంలో నీటి సమస్య పరిష్కరించాలని, రోడ్డు సౌకర్యం కల్పించాలని వివిధ సమస్యలపై అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. గత 17 సంవత్సరాలుగా విద్యార్థి, యువజన, ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నాను. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉన్నాను, భవిష్యత్తులో ప్రజల వైపే ఉంటానని తెలిపారు.

### కాంగ్రెస్ పార్టీలో చేరికపై రవీందర్ అభిప్రాయం

మరీనా రాజకీయ సమీకరణాల్లో భాగంగా కమ్యూనిస్టు (సీపీఐ) పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పార్టీ ఇస్తున్న పిలుపును విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్న. జిల్లా అధ్యక్షులు విశ్వప్రసాద్ రావు గారు, జిల్లా నాయకులు అనిల్ గౌడ్ గారు, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ గారు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు గారితో మంచి సంబంధాలు ఉన్నాయి. పార్టీ నియమనిబంధనలకు అనుగుణంగా ఉంటూ, పార్టీ క్రమశిక్షణకులోబడి పని చేయడం జరుగుతుందన్నారు.

### ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా కృషి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందనీ రవీందర్ అన్నారు. మహిళలు, రైతులు, నిరుద్యోగులు, పేదలు, వృద్ధులు వంటి అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పెన్షన్లు వంటి పథకాలు ప్రజల జీవితాల్లో ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయి. గత ప్రభుత్వాల మాదిరిగా కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం అమలులో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తుందనీ అన్నారు. రవీందర్ క్షేత్ర స్థాయి వరకు ప్రభుత్వ పథకాల గురించి ప్రజల్లో అవగాహన కల్పిస్తూనే, అర్హులైన అందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయడం జరుగుతుంది.

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా నియామకం

కాంగ్రెస్ పార్టీలో తన అనుచర వర్గంతో సాధారణ సభ్యునిగా చేసిన రవీందర్ తక్కువ సమయంలోనే కాంగ్రెస్ పార్టీలో జిల్లా రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. గ్రామస్థాయి వరకు ప్రభుత్వ పథకాల పైన ప్రజలకు అవగాహన కనిపిస్తూనే, అర్హులకు ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరేలా కృషి చేయడం చేశారు. జిల్లాలో జరిగిన పలు పార్టీ సమావేశాలకు యువతను ఏకతాటిపైకి తీసుకువచ్చి పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి సమావేశాలు విజయవంతం కావడానికి తన వంతు పాత్ర పోషించారు. రాహుల్ గాంధీ పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాపు, జై భీం, జై సంవిధాన్ తీర్యాణి మండల ఇంచార్జ్ గా బాధ్యతలను విజయవంతంగా పూర్తి చేయడంలో క్రియాశీలకంగా వ్యవహరించారు. తీర్యాణి మండలంలోని ప్రతి గ్రామంలో పర్యటించి జై బాపు జై భీం జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మరియు ఇటీవలే జరిగిన స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికల్లో క్రియాశీలకంగా వ్యవహరించి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుల, జిల్లా సీనియర్ నాయకుల దృష్టిని ఆకర్షించారు. రవీందర్ పనితనాన్ని గుర్తించి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా నియమించడం జరిగింది.

### యువతకు, ప్రజలకు రవీందర్ సూచన

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి. యువత రాజకీయాల్లోకి వస్తేనే దేశం అభివృద్ధి వైపు ప్రయాణిస్తుంది. యువత రాహుల్ గాంధీ నేతృత్వంలో పని చేసేందుకు కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కావాలని పిలుపునిస్తున్నను. రాష్ట్ర అభివృద్ధి, గ్రామాల అభివృద్ధి జరగాలంటే వచ్చే ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్నాను.

### జడ్పిటిసి/ఎంపిటిసి ఎన్నికలపై రవీందర్ అభిప్రాయం

కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇస్తే తప్పకుండా పోటీ చేస్తాను అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ యువతను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుంది. కాంగ్రెస్ పార్టీ నిర్ణయం మేరకు అవకాశం వస్తే తప్పకుండా రానున్న జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో బరిలో ఉంటానని తెలిపారు. విద్యార్థి ఉద్యమాలు నిర్వహించి విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషిచేసి, యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని పోరాటాలు నిర్వహించి, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషిచేసిన యువ నాయకుడు దుర్గ రవీందర్ కి విద్యార్థులు, యువత, ప్రజలలో మంచి పేరు ఉంది. ముఖ్యంగా ప్రజల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారు అనే నమ్మకం ఎంతో ఉంది. ఇలాంటి యువ నాయకుడు రానున్న కాలంలో తమ ప్రజా ప్రతినిధిగా ఉంటే బాగుంటుందని, అభివృద్ధి సాధ్యమవుతుందని మండల ప్రజలు, యువకులు, విద్యావేత్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో దాతల సహకారంతో పేషంట్లకు మెరుగైన సేవలు అందిస్తాం

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె, హరిత**






**మే 19 సిర్పూర్ టి నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:**ప్రభుత్వ ఆసుపత్రులలో దాతల సహకారంతో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నా మని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు.మంగళ వారం కాగజ్‌నగర్‌లోని అమరావతి నగర్‌లో గల ప్రభుత్వ ఆసుపత్రిలో, 'భారత్ డైనమిక్స్ లిమిటెడ్' (బీడీఎల్), బి.ఎస్.ఎస్.ఎఫ్ స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా ఆసుపత్రికి అందించిన పరికరాల ప్రారంభోత్సవ కార్యక్రమం లో కలెక్టర్ కె. హరిత తో పాటు సిర్పూర్(టి) స్థానిక శాసనసభ్యులు పాల్వాయి హరీష్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (కనాల్) మేనేజర్ పి. శ్రావణ్ కుమార్, బి.ఎస్.ఎస్.ఎఫ్ ట్రస్టీ ప్రధాన కార్యదర్శి రామకృష్ణలతో కలిసి కలెక్టర్ హరిత సిర్పూర్ (టి)నియోజకవర్గ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు సంయుక్తం గా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన వైద్య పరికరాలను ప్రారంభించారు.ఈ సందర్భం గా కలెక్టర్ హరిత మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నా మని,అందులో భాగంగానే భారత్ డైనమిక్స్ లిమిటెడ్,బిఎస్ఎస్ఎఫ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఆసుపత్రికి బ్లడ్ సెల్ కౌంటర్ మిషన్లు (4), ఇన్‌ఫాంట్ రేడియంట్ వార్మర్స్ మిషన్లు (10), స్ట్రెచర్స్ (10), బెడ్స్, ఎక్స్-రే మిషన్లు (6) వంటి పరికరాలను అందించడం చాలా సంతోషకరమని అన్నారు.వీటిని వైద్యులు సద్వినియోగం చేసుకుని పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.స్థానిక శాసనస భ్యులు హరీష్ బాబు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రిలో వసతులు కల్పించే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు భారత్ డైనమి క్స్ లిమిటెడ్ బిఎస్ఎస్ ఎఫ్, అనే స్వచ్ఛంద సంస్థలు ఈ ఆసుపత్రికి వైద్య పరికరాలు అందించ డానికి ముందుకు రావడం చాలా అభినందనీయ మని అన్నారు. వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించా లని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్ తో

**కలిసి ప్రభుత్వ శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనుల సంక్షేమ పథకాలపై అధికారులతో**

**సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కె హరిత:**





**మే 19 సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అభివృద్ధికి అధికారు లు సమన్వయం తో పని చేయాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. మంగళ వారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ తో కలిసి ప్రభుత్వ శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కే. హరిత మాట్లాడుతూ.. జూన్ 12వ తేదీన విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో అన్ని యాజమాన్యాల పరిధిలోని పాఠశాలలు, ఆశ్రమ, గురుకుల పాఠశాలలలో మౌలిక వసతుల కల్పన పూర్తి చేయాలని తెలిపారు. త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, బాలికలకు ప్రత్యేక మూత్రశాలల నిర్మాణ పనులు పూర్తిచేయాలని, పాఠశాలలు ప్రారంభం రోజునే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాలు ప్రారంభం అయ్యేలోపు ఇంజనీరింగ్ శాఖల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, భవనాల నిర్మాణాలు, వంతెనల పనులు, ఇతర మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి మారుమూల గ్రామాలకు త్రాగునీరు అందించాలని, పైప్ లైన్ల మరమ్మత్తులు పూర్తిచేసి ప్రతిరోజు నీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ పనులు, సమస్యలపై వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించి దరఖాస్తుదారులకు భరోసా కల్పించాలని తెలిపారు. ప్రస్తుతం యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని, అధికారులు ప్రతిరోజూ తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాలను సందర్శించి ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా పర్యవేక్షించాలని తెలిపారు. శాఖల వారీగా అభివృద్ధి పనుల పురోగతి, ఇతర కార్యక్రమాల వివరాల నివేదికను అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 10వ తరగతిలో ఫలితాల్లో మండల టాపర్లుగా నిలిచిన మౌనిక కవితలకు

### పలువురు ప్రముఖుల సన్మానం, పెళ్లిరోజు సందర్భంగా విద్యార్థినులకు 10, వేల రూపాయల నగదు పురస్కార బహుమతి అందజేసిన ఏఓ రామకృష్ణ:






**మే 19 సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియో జకవర్గంలోని పెంచికల్‌పేట్ మండలానికి చెందిన మౌనిక, కవిత, 10వ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మండలంలో ప్రథమ స్థానం కైవాసం చేసుకున్న సందర్భంగా వారిని పలువురు ప్రముఖులు అభినందించి ఘనంగా సన్మానించి తత్కాయిం చిన అనంతరం నగదు బహుమతులు అందజేశారు. మండల వ్యవసాయ అధికారి (ఏవో) రామకృష్ణ తన వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్స హించాలనే ఉద్దేశంతో, మండల టాపర్లుగా నిలిచిన మౌనిక, కవిత లకు చెరో 5,000 రూపాయల చొప్పున (మొత్తం రూ. 10,000) నగదు పురస్కార బహు మతిని అంద జేశారు. తన వివాహ దినోత్సవం రోజున విద్యార్థుల చదువుకు అండగా నిలవడం పట్ల స్థానికులు ఆయనను అభినందిం చారు.అదేవిధంగా పెంచికల్‌పేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సముద్రాల రాజన్న విద్యార్థినుల ప్రతిభను ప్రత్యేకంగా అభినందిం చారు.వారి పైచదువులకు చిన్న సహాయంగా తన వంతుగా ఇద్దరు విద్యార్థి నులకు చెరో 2,000 రూపాయల చొప్పున 4000 వేల రూపాయల నగదు పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువుల్లో రాణించి మండలానికి మంచి పేరు తీసుకురావడం గర్వకార ణమని, రాబోయే రోజుల్లో వీరు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించా లని ఆకాంక్షించారు. సముద్రాల రాజన్నకు ఘన సన్మానం ఇదే వేదికపై ఇటీవల రాజకీయంగా, సేవా రంగంలో నూతన బాధ్యతలు స్వీకరించిన సముద్రాల రాజన్నను ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా సత్కరించారు. సముద్రాల రాజన్నపెంచిల్‌పేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఫెర్టిలైజర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకొని వ్యవ సాయ శాఖ అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు ఆయనకు శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో ఎల్కపల్లి సర్పంచ్ భక్తు రాశీచందర్ , ఎల్లూరు సర్పంచ్ చప్పిడి రవి, వ్యవసాయ అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు రాచకొండ కృష్ణ, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ ను కలిసిన టిపిసిసి ఎలక్షన్ కమిషన్ కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యులు

**హైద్రాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ సెక్రటరీ లింగ్యా నాయక్ ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎలక్షన్ కమిషన్ కో-ఆర్డినేషన్ కమిటీ చైర్మన్ పులిపాటి రాజేష్ కుమార్ మరియు సభ్యులు కలవడం జరిగినది.ఇటీవల రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ ఆదేశాల మేరకు హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి చుడి బజార్ లోని ఈసీఐఎల్ ఇంజనీర్లచే ఈవీఎం లను చెకింగ్/ఎఫ్ ఎల్ సి ప్రక్రియ ప్రారంభించడం జరిగినది.రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ మరియు కార్పొరేషన్ ఎలక్షన్ కోసంఉపయోగించనున్న ఈ ఓ2 మోడల్ ఈవీఎం మాషిలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారురాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ, మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బ్యాలెట్ ఓటింగ్ విధానానికే ప్రాధాన్యం ఇస్తుందని తెలపడం జరిగినది. ఒకవేళ, ఈవీఎంతో ఎన్నికలు జరిగితే, ఓ2 మోడల్ మెషీన్లను ఉపయోగించడాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఎందుకంటే ఈ ఓ2 మోడల్ ఈవీఎం లకు వివిపిఎటీ ( ఎనీబివతీ ఎవతీతితటతిజీఎత్రీవ ఖజీజూవతీ ంబీటతిబి ంతీజీతిత్రీ ) సౌకర్యం లేదు, ఓటర్లు ఇచ్చిన ఓటు సరిగ్గా వారు ఇష్టపడే అభ్యర్థికి పోయిందో తెలుసుకునే సౌకర్యం లేదు అందువలన ఎన్నికలకు బ్యాలెట్ పేపర్‌ను వినియోగించాలని కోరారు.ఈ సమావేశంలో టీపీసీసీ ఎలక్షన్ కమిషన్ కో ఆర్డినేషన్ కమిటీ చైర్మన్ పులిపాటి రాజేష్ కుమార్, సభ్యులు సింగిశెట్టి జగదీశ్వర్ రావు, గోపిశెట్టి రాఘవేందర్, టీ. రేవతి గౌడ్, కాసభ శ్రీనివాస్ రావు పాల్గొనడం జరిగినది.

## హైదరాబాద్‌లో దారుణం

### మహిళలను చీరలెత్తి చూస్తున్న చైన్ స్నాచర్

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని ఐటీ కారిడార్‌కు సమీపంలో ఉన్న మణికొండ, అల్కాపూర్ టౌన్‌షిప్‌లో చోటుచేసుకున్న ఈ దారుణ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. పట్టపగలే, జనసంచారం ఉన్న ప్రాంతంలో ఒక మహిళ పట్ల జరిగిన ఈ అసభ్య ప్రవర్తన మహిళా భద్రతపై మరోసారి ప్రశ్నలను లేవనెత్తుతోంది. మణికొండ, అల్కాపూర్ టౌన్‌షిప్‌లో అత్యంత వికృతమైన ఘటన వెలుగులోకి వచ్చింది. సాధారణంగా చైన్ స్నాచింగ్‌లు, దొంగతనాల గురించి వినే ప్రజలకు, ఇప్పుడు వీధుల్లో మహిళల పట్ల జరుగుతున్న అసభ్య ప్రవర్తన తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. రోడ్డు నంబర్ 4లోని ప్రణతి ఈషా అపార్ట్‌మెంట్ సమీపంలో.. తన చిన్నారితో కలిసి స్కూల్ నుండి ఇంటికి తిరిగి వస్తున్న ఒక మహిళపై ఒక టీనేజ్ బాలుడు అత్యంత నీచంగా ప్రవర్తించాడు. వెనుక నుంచి వచ్చి ఆమె దుస్తులను ఎత్తి వికృత చేష్టలకు పాల్పడి, అక్కడి నుంచి పారిపోయాడు.ఈ మొత్తం ఉదంతం అక్కడ ఉన్న సిసిటివి కెమెరాల్లో స్పష్టంగా రికార్డయ్యింది. పట్టపగలు, అందరూ చూస్తుండగానే జరిగిన ఈ ఘటన చూస్తుంటే.. నేరస్థులకు చట్టం అన్నా, పోలీసులన్నా ఎంత చులకన భావం ఉందో అర్థమవుతోంది. కేవలం అల్లరి పనిలా కాకుండా, ఇది ఒక మహిళ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే తీవ్రమైన వేధింపుగా స్థానికులు పరిగణిస్తున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలతో వెళ్తున్న తల్లులను ఇలాంటి మానసిక రోగులు లక్ష్యంగా చేసుకోవడం భయాందోళనలకు గురిచేస్తోంది. అల్కాపూర్ టౌన్‌షిప్ వంటి ప్రాంతాల్లో కూడా మహిళలకు రక్షణ కరువైందని బాధితురాలి కుటుంబ సభ్యులు, స్థానిక నివాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం చైన్ స్నాచింగ్‌ల నుంచే కాదు, ఇలాంటి వికృత బుద్ధి గల వారి నుంచి కూడా మా ఆడబిడ్డలను కాపాడుకోవాల్సి వస్తోంది అని స్థానికులు వాపోతున్నారు. ఇలాంటి ఘటనలు కేవలం వ్యక్తిగత వేధింపులు మాత్రమే కావు.. ఇవి సమాజంలో పెరుగుతున్న వికృత పోకడలకు అద్దం పడుతున్నాయి. సోషల్ మీడియా ప్రభావమో లేదా సరైన పర్యవేక్షణ లేకపోవడమో కానీ, మైనర్లు కూడా ఇలాంటి దారుణాలకు పాల్పడటం ఆందోళనకరం. పోలీసులు వెంటనే స్పందించి, నిందితుడిని పట్టుకోవడమే కాకుండా, ఇలాంటి ప్రాంతాల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేయాల్సిన అవసరం ఉందన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి.

## మద్యం తాగించి స్టూడెంట్‌పై రేప్

**హైదరాబాద్ :** హైదరాబాద్ శివారులోని ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో దారుణం చోటుచేసుకుంది. తోటి విద్యార్థినిపై ఓ ఇంజినీరింగ్ విద్యార్థి అత్యాచారానికి పాల్పడ్డాడు. నమ్మి వెంట వెళ్లిన స్నేహితురాలికి మద్యం తాగించి, లైంగిక దాడి చేశాడు. బాధితురాలు ధైర్యం ముందుకు వచ్చి ఫిర్యాదు చేయడంతో పోలీసులు నిందితుడ్ని అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు.ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌కు చెందిన ఉడుతల ఉదయ్ ఇబ్రహీంపట్నంలోని ఒక ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. మే 14న తేదీన రాత్రి తన క్లాస్‌మేట్ అయిన ఒక యువతిని టీ తాగడానికి వస్తావా అని పిలిచి, తన కారులో దిల్‌సుఖ్‌నగర్‌కు తీసుకెళ్లాడు. అనంతరం వారు కారులో ఇబ్రహీంపట్నం తిరిగి వస్తున్న సమయంలో ఉదయ్ మద్యం కొనుగోలు చేశాడు. తన ప్లాన్ ప్రకారం బీడీఎల్ రోడ్డులోని నిర్మానుష్య ప్రదేశానికి కారును తీసుకెళ్లి, అక్కడ విద్యార్థినికి బలవంతంగా మద్యం తాగించాడు. ఆమె మత్తులోకి వెళ్లాక, ఇబ్రహీంపట్నంలోని ఒక గదికి కారులో తీసుకెళ్లి ఆమెపై అత్యాచారం చేశాడు. ఈ ఘటనపై మే 17న బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు నిందితుడు ఉడుతల ఉదయ్‌ను సోమవారం నాడు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు.

### ఉరేసుకుని నర్సింగ్ విద్యార్థిని ఆత్మహత్య..

తీవ్రమైన తలనొప్పిని భరించలేక ఓ నర్సింగ్ విద్యార్థిని ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం పెద్దముప్పారం గ్రామంలో ఈ విషాదం చోటుచేసుకుంది. దంతాలపల్లి ఎస్సై రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఉడ్గుల గౌరయ్య, సోమక్క దంపతుల చిన్న కుమార్తె ఉడ్గుల దివ్య (21) వరంగల్‌లోని ఒక కాలేజీలో నర్సింగ్ కోర్సు చదువుతోంది. 4 రోజుల క్రితమే ఆమె పెద్దముప్పారంలోని తన ఇంటికి వచ్చింది.దివ్య గత కొంతకాలం నుంచి తీవ్రమైన తలనొప్పితో బాధపడుతోంది. ఈ క్రమంలో నొప్పి తీవ్రతను భరించలేక ఆదివారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లో చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. సోమవారం నాడు ఈ విషయం వెలుగులోకి వచ్చింది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించారు. అనంతరం శవ పంచనామా నిర్వహించి, మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం వర్ధన్నపేటలో ఆసుపత్రికి తరలించారు.తల్లిదండ్రులు దివ్యకు వివాహం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్న సమయంలోనే ఇలా జరగడం కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది. కుమార్తె మృతితో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. కుమార్తె ఆత్మహత్యపై తండ్రి గౌరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

## 2 పాములతో 20 కోట్లా..

**వరంగల్ :** వరంగల్ నగరంలో రెండు తలల పాము రెడ్ సాండ్ బోవా అక్రమ రవాణా గుట్టును డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు అత్యంత చాకచక్యంగా ఛేదించారు. గ్రే మార్కెట్‌లో కోట్లాది రూపాయల విలువ చేసే ఈ అరుదైన పాములను విక్రయించేందుకు ఒక ముఠా ప్రయత్నిస్తోందన్న పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన అధికారులు, ఒక సినిమా ఫక్కీలో డెకాయ్ ఆపరేషన్ నిర్వహించి నిందితుడిని రెడ్ హ్యుండెడ్‌గా పట్టుకున్నారు. నిందితుడు రెండు సజీవమైన ఇండియన్ రెడ్ సాండ్ బోవా పాములను బ్యాగ్‌లో దాచుకుని కస్టమర్ల కోసం ఎదురుచూస్తున్న సమయంలో అధికారులు దాడి చేశారు. ఈ పాములకు అంతర్జాతీయ బ్లాక్ మార్కెట్‌లో కళ్లు చెదిరే ధర పలుకుతోంది. ఒక్కో పాము నాణ్యత, బరువును బట్టి సుమారు రూ. 2 కోట్ల నుండి రూ. 25 కోట్ల వరకు విక్రయిస్తారని సమాచారం. కేవలం అక్రమ సంపాదన కోసమే ఈ అరుదైన జీవులను వేటాడుతున్నట్లు విచారణలో తేలింది. ఈ పాములకు గ్రే మార్కెట్‌లో ఇంత భారీ ధర పలకడానికి ప్రధాన కారణం మూఢనమ్మకాలే. వీటితో క్షుద్ర పూజలు చేస్తే అదృష్టం వస్తుందని, అపారమైన గుప్త నిధులు లభిస్తాయని కొందరు నమ్ముతుంటారు. వీటితో పాటు కొన్ని రకాల ఆయుర్వేద మందుల తయారీలోనూ, లైంగిక పటుత్వానికి సంబంధించిన ఔషధాలలోనూ వీటిని ఉపయోగిస్తారన్న ప్రచారం ఉండటంతో అంతర్జాతీయ స్థాయిలో వీటికి విపరీతమైన గిరాకీ ఏర్పడింది. నిజానికి వీటికి రెండు తలలు ఉండవు. వీటి తోక భాగం కూడా తల ఆకారంలో మొద్దుబారి ఉండటంతో వీటిని రెండు తలల పాములు అని పిలుస్తారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం వీటిని పట్టుకోవడం, విక్రయించడం తీవ్రమైన నేరం. ఈ అక్రమ రవాణా వెనుక పెద్ద నెట్‌వర్క్ ఉన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు.

## అంకమ్మ రాజు హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో అంకమ్మ రాజు మహంకాళి మాత ఆలయ నిర్మాణ సాధనకై రౌండ్ టేబుల్ సమావేశం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆసిఫాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోవా లక్ష్మి:**

**అంకమ్మ రాజు హక్కుల పోరాడ సమితి నాయకులు రేగుంట కేశవరం మాదిగ:**



**మే19, సిర్పూర్ (టి) నియోజక వర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో అంకమ రాజు హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వ హించారు. కార్యక్రమానికి ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసన సభ్యురాలు కోవా లక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారని ఈ సమా వేశం అంకమ్మ రాజు ఆలయ పూజారి ఆత్రం పాండు పటేల్ సబ్ అధ్యక్షులుగా వ్యవహరించడం జరిగిందని అంకమ్మరాజు హక్కుల పోరాట సమితి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు రేగొండ మాదిగ అన్నారు పట్టణంలోని వీరాంజనేయ స్వామి, అంకమరాజు, మహంకాళి మాత ఆలయాల నిర్మాణ సాధనతో పాటు, అంకమరాజు ఆలయ దేవాదాయ భూమిని దక్కించుకోవడమే సమావేశ లక్ష్యమన్నారు. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి మాట్లాడుతూ ఆలయాల భూమి సాధన నిర్మాణం కోసం తాము పూర్తిగా అండగా ఉంటామని, ఈ ధర్మ పోరాటా నికి తమ సంపూర్ణ సహకారం ఉంటుందని ఈ సందర్భం గా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు మర్సకోల సరస్వతి వివిధ సంఘాల నాయకులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని ఏకగ్రీవంగా మద్దతు తెలిపారని అంకమ్మ రాజు హక్కుల పోరాడ సమితి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ నాయకులు రేగొండ కేశవరావు నాయక్ మాదిగ తెలిపారు.

## జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా

**రేపు మధ్యాహ్నం 3.30 గంటలకు కాగజ్ నగర్ కు ముగ్గురు మంత్రుల స్థల పరిశీలన**

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విట్టల్::బీబి**



**మే 19, సిర్పూర్ (టి) నియోజక వర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియో జకవర్గంలోని కాగజ్నగర్ పో రేపు మధ్యాహ్నం 3.30 గంటలకు ముగ్గురు మంత్రుల పర్యటన ఉంటుందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండేవిటల్ తెలిపారు.ఎమ్మెల్సీ సండే విట్టల్ మాట్లాడుతూ..జూన్ 2వ తేదీ రోజున తెలంగాణ రాష్ట్ర చీఫ్ మినిస్టర్ రేవంత్ రెడ్డి ఆసిఫాబాద్ జిల్లాలో పర్యటనలో సందర్భంగా, బుధవారం మధ్యాహ్నం 3.30గంటలకు సభ స్థలాన్ని పరిశీలించడానికి కాగజ్‌నగర్ సర్సిల్క్ లోని శిశుమందిర్ ఎలిఫ్యాడ్ గ్రౌండ్ లో సభ స్థలాన్ని పరిశీలించడానికిజిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు,రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి వస్తున్నారని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ తెలిపారు.ఈ సందర్భంగా సిర్పూర్(టి) నియోజక వర్గ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ కోరారు.